
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సోమవారం నవంబర్ 24 2025 | సంపుటి :03 | సంచిక :144 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# చండీగఢ్ పంజాబ్‌దే..

## ఏకమైన ఆప్, కాంగ్రెస్, అకాలీదళ్

- పంజాబ్, హరియాణా సంయుక్త రాజధాని చండీగఢ్ లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లును పంజాబ్‌లోని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.
- ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది.




ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్, అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి. పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్ స్పందిస్తూ భాజపా ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చండీగఢ్ గతంలో, ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా పంజాబ్‌లోని విడదీయరాని భాగమని పేర్కొన్నారు. ఈ నగరాన్ని నిర్మించేందుకు తమ గ్రామాలను నాశనం చేశారన్నారు. పంజాబ్‌కు దానిపై హక్కు ఉందని వెల్లడించారు. ఆ నగరాన్ని తాము ఏమాత్రం వదులుకోమని.. అవసరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.
ఆప్ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని అభివర్ణించారు. నియంతృత్వం ఎదుట పంజాబ్ ఏనాడు తలవంచలేదని చరిత్ర చెబుతోందని పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని.. దానిని లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర భాజపా నాయకులు పంజాబ్ పక్షాన ఉంటారో.. కేంద్రం తరపున ఉంటారో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. ఇక అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ కూడా దీనిని పంజాబ్ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు.

పేజి 2లో

## ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు: చండీగఢ్ బిల్లుపై కేంద్రం



- ఈ నిర్ణయాన్ని పంజాబ్‌లోని పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండడంతో ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది.
- చండీగఢ్ లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది.


2లో..

## బాలుడిని కాపాడబోయి..

### జంఝావతి రబ్బర్ డ్యామ్‌లో ముగ్గురు గల్లంతు



కొమరాడ: పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం జంఝావతి రబ్బరు డ్యామ్‌లో పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. శివిని గ్రామానికి చెందిన శరత్, గోవింద్‌నాయుడు, ప్రదీప్ తమ బంధువులతో కలిసి రబ్బర్ డ్యామ్‌లో ఈతకు వెళ్లారు. డ్యామ్‌లో ఓ బాలుడు పడిపోతుండగా.. అతడిని రక్షించేందుకు వెళ్లి ఈ ముగ్గురూ గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లా రైవాడ రిజర్వాయర్ వద్ద పడవ బోల్తా పడి ముగ్గురు గల్లంతయ్యారు. అందులో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు గజఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు.




## సత్యసాయి లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు:

పుట్టపర్తి: సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచవ్యాప్తమయ్యాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు.

పేజి 2లో

# సత్యసాయి ప్రేమతో మనుషులను గెలిచారు: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు.**
**"సత్యసాయి మానవ సేవే మాధవ సేవ అని బోధించడమే కాదు.. అమలు చేశారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించి చూపించారు.**



పుట్టపర్తి: సత్యసాయి మనుషుల్లో దేవుడిగా శాశ్వత స్థానం ఏర్పరచుకున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. "సత్యసాయి మానవ సేవే మాధవ సేవ అని బోధించడమే కాదు.. అమలు చేశారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించి చూపించారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని చేరడానికి అవసరమైన ధైర్యాన్ని అందించారు. 140 దేశాల్లో సత్యసాయిబాబాకు భక్తులున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నారు.

పేజి 2లో

## బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపులు



హైదరాబాద్: బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో ముంబయికి దారి మళ్లించారు. అక్కడ అధికారులు తనిఖీలు చేసి బాంబు లేదని తేల్చారు. ఈ విమానంలో 154 మంది ప్రయాణికులున్నారు.

## శబరిమలలో అన్నదాన సత్రం.. రోజు 10 వేలమందికిపైగా భక్తులకు ఆహారం!

కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు.




2లో..

## పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి.. హాజరైన ఉపరాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల సీఎంలు



పుట్టపర్తి: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ ఆడిటోరియంలో శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఏపీ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతకుముందు స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

## తెలంగాణ స్పీకర్‌కు ఎమ్మెల్యే దానం నాగేందర్



2లో..

## వైకాపా పాలనలో మైనింగ్ రంగం నాశనం



2లో..

## నత్తనడకన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం



2లో..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం నవంబర్ 24 2025

# సంపాదకీయం

## ఇది జ్యుడీషియల్ యారగన్సీ కాదా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు ఉండాలా? వద్దా? అన్న విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుతో తాత్కాలికంగా తెరపడింది. గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించజాలదని చెబుతూనే... బిల్లుల ఆమోదంలో అసాధారణ జాప్యం జరిగినప్పుడు పరిమిత స్థాయిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవచ్చునని తాజా తీర్పులో పేర్కొన్నారు. దీంతో కర్ర విరగలేదు%-% పాము చావలేదు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. బిల్లుల ఆమోదంలో కొంత మంది గవర్నర్లు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించడం లేదన్న కారణంగా ఈ అంశంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా %-% ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరికొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి. తాజా తీర్పుతో గవర్నర్లు%-%రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి.

**అంతులేని కథలేనా...?**

ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. మనం రోగాలకు వాడే మందులకు కూడా గడువు ఉంటుంది కదా! కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అలాంటప్పుడు వాటిని నిరవధికంగా పెండింగ్‌లో పెడితే ప్రజలకు ప్రయోజనం ఉండదు కదా! సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు%-%రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి? రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేని పక్షంలో... అదే రాజ్యాంగంలో మరో భాగమైన లెజిస్లేచర్ విషయంలో మరోరకంగా ఉత్తర్వు ఎలా ఇవ్వగలరు? తమకు అధికారం లేదని చెప్పడం వరకు ఆక్షేపణ ఉండదు కానీ, అదే సమయంలో ప్రస్తుత సమస్యను అధిగమించడానికి పార్లమెంటులో చట్టం చేయాలని లేదా రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనివల్ల బాధిత పక్షానికి ఎంతో కొంత ఉపశమనం లభించి ఉండేది. 'గడువు' అనేది ఒక అనివార్యంగా ఉండాలా? లేదా? అన్నది ఎప్పుడు తేలాలి? వాహనాల వినియోగానికి కూడా గడువు విధిస్తున్నాము కదా! కాలం చెల్లిన ఎన్నో చట్టాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రద్దు చేసింది కదా! అదే విధంగా గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ చట్టం చేయవచ్చు కదా! ఈ విషయంలో సుప్రీంకోర్టు మౌనంగా ఉన్నందునే రాజకీయ పార్టీలు సహజంగానే ఆ అంశం జోలికి వెళ్లవు. ఇదే సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు ఎలా విధించింది? స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలకు అధిపతులే కదా? గవర్నర్లు, ఆ మాటకొస్తే న్యాయమూర్తులకు జీతభత్యాలు చెల్లించాలన్నా అవే చట్టసభలు ఆమోదించాలి కదా! తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు విధించడంతో అయిపోలేదు. ఈ అంశంపై విచారణకు వచ్చిన కోర్టు ధిక్కరణ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు జ్యుడీషియల్ యారగన్సీని గుర్తుకు తెస్తున్నాయి. 'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది.

**స్పీకర్‌ను జైలుకు పంపగలరా?**

వాస్తవానికి, ఫిరాయింపులకు పాల్పడిన వారిపై స్పీకర్లు ఫలానా గడువులోపే చర్య తీసుకోవాలని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో లేదు. అలా చట్టంలో గడువు విధించకపోతే సదరు చట్టం చేసిన లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించాల్సిన సుప్రీంకోర్టు... ఇప్పుడు తెలంగాణ స్పీకర్‌కు తనకు తానుగా గడువు విధించింది. ఫిరాయింపులు, సభ్యుల రాజీనామాల విషయంలో సభాపతులు ఎడతెరిపిలేకుండా తాత్సారం చేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. సదరు లొసుగులను అధిగమించే చర్యలకు ఉపక్రమించాల్సిన సుప్రీంకోర్టు మౌనంగా ఎందుకు ఉంటోందో తెలియదు. ఫిరాయింపుల వ్యవహారం ప్రహసనంలా మారిందన్నది ప్రజాభిప్రాయం. చట్టం చేసిన లక్ష్యం నెరవేరాలంటే గడువు ఉండాలి. ఆ మేరకు పార్లమెంటుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించి ఉండాల్సింది. అలా కాకుండా ఒక్కో కేసు విషయంలో ఒక్కోలా తీర్పులు ఇస్తూ పోతుండటం వల్ల న్యాయ వ్యవస్థపై గౌరవం తగ్గుతుంది. రాజ్యాంగం ప్రకారం చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రక్షణ ఉంటుంది. అయినప్పటికీ... చర్య తీసుకుంటారా? జైలుకు వెళ్లడానికి సిద్ధపడతారా? అని న్యాయస్థానం హూంకరించింది. ఇదొక రకంగా పరిధిని అతిక్రమించడమే. నిజంగా ఆ పరిస్థితే వస్తే తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను జైలుకు పంపగలరా? అదే జరిగితే సదరు ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపై శాసనసభ కూడా చర్యలకు ఉపక్రమిస్తే పరిస్థితి ఏమిటి? అందుకే రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన వ్యవస్థలు తమ పరిధులకు లోబడి హుందాగా వ్యవహరించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. ఎవరికి వారు తామే గొప్ప అనుకుంటే రాజ్యాంగపరమైన ప్రతిష్టంభన ఏర్పడదా? నాలుగు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ప్రతిష్టంభనే ఏర్పడింది.

**హద్దుల్లో... హుందాగా...**

రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థల మధ్య సున్నితమైన లక్ష్మణ రేఖ ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతల అభిమతం అదే. అయితే, ఇటీవలి కాలంలో కేసుల విచారణ సందర్భంగా న్యాయ వ్యవస్థలోని కొందరు తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. చివరకు అవేమీ తీర్పులో భాగంగా ఉండవు. అయితే.. అలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు వెలువడినప్పుడు అవన్నీ న్యాయస్థానాల తీర్పులు, ఆదేశాలుగానే ప్రజలు పరిగణిస్తున్నారు. కోర్టు ధిక్కార కేసులలో కూడా అరుదైన సందర్భాలలో మాత్రమే సంబంధిత అధికారులను పిలిపించాలి కానీ, చీటికీ మాటికీ కాదని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ, ఆచరణలో మరోలా జరుగుతోంది. మిగతా వ్యవస్థలతో పోల్చితే సామాన్య ప్రజలు ఇప్పటికీ న్యాయస్థానాల మీదనే నమ్మకం ఎక్కువ పెట్టుకుంటున్నారు. అయితే, కొంతమంది న్యాయమూర్తులు కేసు మెరిట్స్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం ఇప్పుడొక సమస్యగా మారుతోంది. దీనివల్ల న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో ప్రజల మన్ననలను పొందుతుండగా, మరికొన్ని సందర్భాలలో ఆత్మరక్షణలో పడుతోంది. ఇప్పుడు మళ్లీ గడువు విషయానికి వద్దాం! ఏ విషయంలో అయినా గడువు అనేది అవసరమని అందరూ అంగీకరిస్తున్నారు. 'గవర్నర్‌కు గడువు విధిస్తూ చట్టం చేయండి లేదా రాజ్యాంగాన్ని సవరించండి' అని పార్లమెంటును సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని కోరితే ప్రజలు కూడా హర్షిస్తారు కదా? పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా ఫలానా గడువులోగా చర్యలు తీసుకునేలా చట్టాన్ని సవరించాలని సూచిస్తే ఎవరు మాత్రం అభ్యంతరం చెబుతారు? ఇలాంటి విషయాలలో తమకు అధికారం లేదని న్యాయ వ్యవస్థ అభిప్రాయపడితే చేయగలిగిందేమీ లేదు. అలా అయితే కేసుల విచారణ సందర్భంగా చట్టం, రాజ్యాంగం సమ్మతించని వ్యాఖ్యలు, అభిప్రాయాలు ఎలా వెలిబుచ్చుతారు? అన్న ప్రశ్న వస్తోంది. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అంటారు.

## తెలంగాణ స్పీకర్‌కు ఎమ్మెల్యే దానం నాగేందర్ లేఖ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ లేఖ రాశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌కు సంబధించి తనకు ఇచ్చిన నోటీసుకు సమాధానం తెలిపేందుకు మరింత గడువు కావాలని కోరారు. ఇప్పటికే రెండు సార్లు దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు ఇచ్చారు.

భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా.. సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ జరిగింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం నోటీసులపై స్పందించేందుకు మరింత గడువు కావాలని కోరుతున్నారు.

## శబరిమలలో అన్నదాన సత్రం.. రోజు 10 వేలమందికిపైగా భక్తులకు ఆహారం!

మొదటి పేజీ తరువాయి

పథనంతిట్ట: కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహిస్తున్నారు. మలికప్పురం ఆలయం వెనుక ఉన్న ఈ సత్రంలో రోజు 10 వేలమందికిపైగా భక్తులకు మూడు పూటలా ఉచితంగా ఆహారం అందజేస్తున్నారు. ఇటీవల మండల- మకరవిలక్కు వార్షిక తీర్థయాత్ర ప్రారంభం కాగా.. ఇక్కడ భోజనం చేసినవారి సంఖ్య శనివారం నాటికి లక్ష దాటింది. శబరిమలలోని అన్నదాన సత్రం ఆసియాలోనే అతిపెద్ద అన్నదాన మండపాల్లో ఒకటి. ఒకేసారి వెయ్యిమందికిపైగా భక్తులకు వడ్డించే ఏర్పాట్లు ఉన్నాయి. ఉదయం ఆరు గంటల నుంచి 11 వరకు, మధ్యాహ్నం 12 గంటల నుంచి 3.30 వరకు, సాయంత్రం 6.45 నుంచి ఆ రోజు ఆలయం మూసివేసే వరకు మూడు పూటలా ఆహారం అందజేస్తారు. వంటలు చేయడం, వడ్డించడం, క్లీనింగ్ కోసం 235 మంది సిబ్బందిని నియమించారు. భక్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ.. నాణ్యమైన సేవలు అందిస్తున్నామని ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ వెల్లడించారు.

## భారీ ఉగ్ర కుట్ర బయటపడినా.. ఇంటి కిరాయిపైనే ఆయన దృష్టంతా..!



దిల్లీ పేలుడు ఘటనతో ముడిపడిన ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా టెర్రర్ మాడ్యూల్ సభ్యులు అద్దెకు తీసుకున్న ఫరీదాబాద్‌లోని ఇంటి యజమాని మౌల్వీ ఇష్తియాక్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ వ్యవహారంపై ఒకవైపు సీరియస్ విచారణ కొనసాగుతుండగా.. మరోవైపు ఆయన మాత్రం అరెస్టయిన ఆ సభ్యుల నుంచి తన అద్దె ఇప్పించాలని పట్టుబడుతుండటం గమనార్హం. ఆయనకు కేసు తీవ్రత అర్థం కావడం లేదని, కేవలం కిరాయిపైనే మొత్తం దృష్టి ఉందని అధికారులు చెబుతున్నారు.

ఉగ్ర నెట్‌వర్క్‌లో కీలక సభ్యుడు డా.ముజమ్మిల్‌ను అరెస్టు చేసి, విచారించిన సమయంలో తొలిసారి ఇష్తియాక్ పేరు బయటకు వచ్చింది. ముజమ్మిల్ నుంచి రాబట్టిన సమాచారం ఆధారంగానే.. ఫరీదాబాద్‌లోని అద్దె ఇంట్లో భారీఎత్తున పేలుడు పదార్థాల సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ ఇంటి యజమాని, హరియాణాలోని మేవాత్‌కు చెందిన ఇష్తియాక్‌ను అరెస్టు చేశారు. ఆయన్ను విచారించగా.. ఈ ఏడాది ప్రారంభంలో ముజమ్మిల్, ఉమర్‌లు తన వద్దకు వచ్చి ఎరువుల పేరిట కొంత సామగ్రిని ఇంట్లో నిల్వ చేయమని కోరారని, నెలకు రూ.2,500 చెల్లిస్తామని చెప్పారన్నారు.

మౌల్వీ ఇష్తియాక్‌కు పరిస్థితి తీవ్రత గురించి ఆందోళన లేదని, ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న తన ఇంటి కిరాయిపైనే దృష్టంతా ఉందని అధికారులు తెలిపారు. పేదరికంతో నలుగురు పిల్లలు, కుటుంబాన్ని పోషించేందుకు ఇబ్బంది పడుతున్న ఆయన.. ఆ అద్దె బకాయిని వసూలు చేసి ఇస్తే ఇంటికి పంపుతానని అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఒకవైపు తీవ్ర నేరం.. మరోవైపు అద్దె కోసం తీరని ఆందోళన.. ఉగ్ర కేసుల్లో ఇలా అనేక భిన్న కోణాలు ఉంటాయని అధికారులు తెలిపారు. తదుపరి విచారణ కోసం ప్రస్తుతం ఆయన్ను జమ్మూకశ్మీర్ రాష్ట్ర దర్యాప్తు సంస్థకు అప్పగించినట్లు చెప్పారు.

## అమెరికా మాజీ అధ్యక్షుడికి గ్రహాంతరవాసుల సమాచారం: న్యూయార్క్ పోస్ట్ డాక్యుమెంటరీ



కేవలం భూమి మీదనే జీవజాలం ఉందా? ఈ సువిశాల అంతరిక్షంలో ఇలాంటి గ్రహాలు ఇంకేమైనా ఉన్నాయా? అక్కడ గ్రహాంతరవాసులు జీవిస్తున్నారా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాల కోసం చాలా ఏళ్లుగా శాస్త్రవేత్తలు పరిశోధనలు సాగిస్తూనే ఉన్నారు. గ్రహాంతరవాసులపై కచ్చితమైన సమాచారం లేకపోయినప్పటికీ.. ఏదో ఒక గ్రహంపై జీవం ఉండే అవకాశముందని పలువురు నమ్ముతున్నారు. వాటికి మరింత ఊతమిచ్చే అనేక ఘటనలు చోటుచేసుకున్నట్లుగా పలు దేశాల శాస్త్రవేత్తలు పేర్కొంటుంటారు. కాగా తాజాగా న్యూయార్క్ పోస్ట్ విడుదల చేసిన ఓ డాక్యుమెంటరీలోనూ గ్రహాంతర జీవుల ప్రస్తావన వచ్చింది. వాటికి సంబంధించిన సమాచారం అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ సీనియర్ కు కూడా తెలుసని అందులో పేర్కొన్నారు.

1964లో న్యూమెక్సికోలోని హోలోమన్ ఎయిర్ ఫోర్స్ బేస్‌లోని సిబ్బంది గ్రహాంతరవాసులను ప్రత్యక్షంగా చూశారట. అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ సీనియర్ అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో (1976-77) గ్రహాంతరవాసులకు సంబంధించిన నివేదికను హోలోమన్ ఎయిర్ ఫోర్స్ బేస్ అధికారులు ఆయనకు అందించినట్లు న్యూయార్క్ పోస్ట్ నివేదిక పేర్కొంది. అయితే దీనికి సంబంధించిన భౌతిక ఆధారాలు ప్రస్తుతం అందుబాటులో లేవని తెలిపింది. న్యూయార్క్ పోస్ట్ విడుదల చేసిన 'ది ఏజ్ ఆఫ్ డిస్‌క్లోజర్' అనే డాక్యుమెంటరీలో ఎరిక్ డేవిస్ అనే ఖగోళ భౌతిక శాస్త్రవేత్త ఈ విషయాన్ని వెల్లడించారు. 2003లో తాను జార్జ్ బుష్ సీనియర్‌తో సమావేశమైనప్పుడు ఆయన స్వయంగా తనకీ విషయం చెప్పినట్లు పేర్కొన్నారు.

రష్యా డిమాండ్ల వైపే.. అమెరికా మొగ్గు..!

నివేదిక ప్రకారం.. మూడు అంతరిక్ష నౌకలు హోలోమన్ ఎయిర్ ఫోర్స్ బేస్ సమీపానికి వచ్చాయి. వాటిలో ఒకటి కిందకు దిగింది. అందులో నుంచి ఓ గ్రహాంతర వాసి కిందకు వచ్చి వైమానిక దళం సిబ్బందితో మాట్లాడడానికి ప్రయత్నించినట్లు అధికారులు బుష్‌కు సమాచారం ఇచ్చారని ఎరిక్ డేవిస్ వెల్లడించారు. అయితే మిగితా విషయాలేవీ బుష్ తనతో చెప్పలేదని.. ఇతరులతోనూ చర్చించలేదని అన్నారు. గ్రహాంతర వాసులకు సమీపంగా వెళ్లిన సిబ్బందికి కాలిన గాయాలు, అంతర్గత మచ్చలు ఏర్పడినట్లు స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో రోగనిరోధక శాస్త్రవేత్త, క్యాన్సర్ పరిశోధకుడు గ్యారీ నోలన్ నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికతో గ్రహాంతర జీవులపై మరోసారి చర్చ మొదలైంది.

## చండీగఢ్ పంజాబ్‌దే..

మొదటి పేజీ తరువాయి

మధ్యవర్తిత్వమే అత్యుత్తమ వివాద పరిష్కార మార్గం

కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. దీనికిగాను రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రానుంది. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, దమణ్-దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి.

## ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు: చండీగఢ్ బిల్లుపై కేంద్రం

మొదటి పేజీ తరువాయి

కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని పంజాబ్‌లోని పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండడంతో ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. చండీగఢ్ లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. అందరితో చర్చలు జరిపిన తర్వాతే బిల్లుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

"చండీగఢ్‌కు చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రతిపాదనలో చండీగఢ్ పరిపాలన, పంజాబ్, హరియాణాతో దాని సంబంధాల గురించి ఏమీ లేదు. చండీగఢ్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. అందరినీ సంప్రదించిన తర్వాతే ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే ప్రణాళిక లేదు" అని హోంమంత్రిత్వ శాఖ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది.

చండీగఢ్ పంజాబ్‌దే.. ఏకమైన ఆప్, కాంగ్రెస్, అకాలీదళ్

కాగా కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ఇటీవల ప్రతిపాదించింది. దీనికిగాను రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. అయితే చండీగఢ్ తమ రాష్ట్రానికే చెందాలని కోరుతున్న పంజాబ్ నేతలు కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ , కాంగ్రెస్ , అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి. దీనిపై పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. భాజపా ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## నత్తనడకన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం నత్తనడకన సాగుతోందని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నెలరోజుల్లో సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్య సేవలు ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికి నెల రోజులు దాటినా అక్కడ వైద్య సేవలు ప్రారంభం కాలేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంపై ప్రభుత్వం గొప్పలు చెప్పిందని హరీశ్ రావు విమర్శించారు. రెండేళ్లుగా టిమ్స్ ఆస్పత్రులను ప్రారంభించే డేట్లు, డెడ్ లైన్లు సర్కారు మారుస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ .. ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేదన్నారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనులు చాలా నెమ్మదిగా సాగుతున్నాయని మండిపడ్డారు. టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం పూర్తయితే.. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రి పనులను పూర్తిచేయటం లేదని విమర్శించారు.ం

## వైకాపా పాలనలో మైనింగ్ రంగం నాశనం

మొదటి పేజీ తరువాయి

ఒంగోలు: ఏపీ మైనింగ్ రంగాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఒంగోలులో మైనింగ్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో మైనింగ్ రంగాన్ని నాశనం చేశారని ఆరోపించారు. క్రిటికల్స్ మినరల్స్ కోసం ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్నారు. విశాఖ కేంద్రంగా ఒక్క రోజులోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్లు పేర్కొన్నారు. గూగుల్ సంస్థ ఏపీలో రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడం సీఎం చంద్రబాబు బ్రాండ్ వల్లే సాధ్యమైందని కొనియాడారు. చట్టాల్లో మార్పులు చేసి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చినట్లు వివరించారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు.

## సత్యసాయి లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు:

మొదటి పేజీ తరువాయి

"సత్యసాయి సేవామార్గానికి ప్రతిరూపంగా నిలిచారు. పేదలకు నిస్వార్థ సేవలు అందించారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఆచరించారు. ఆయన ప్రపంచమంతా ప్రేమను పంచారు. లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు. తన సేవల ద్వారా ఎంతో మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించి పేదలకు వైద్యమందించారు. తమిళనాడులో తాగునీటి సదుపాయం కల్పించి ప్రజల దాహార్తిని తీర్చారు. దేశవిదేశాల్లో సత్యసాయి సిద్ధాంతాలు అమలవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో సత్యసాయి ట్రస్టు సేవలందిస్తోంది. దీనికి లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు" అని ఉపరాష్ట్రపతి అన్నారు.

## సత్యసాయి ప్రేమతో మనుషులను గెలిచారు: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడం అరుదైన అవకాశం. ఆయన ప్రేమతో మనుషులను గెలిచారు.. సేవలతో దేవుడిగా అందరి హృదయాల్లో ముద్ర వేసుకున్నారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారు. ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు నెరవేర్చింది. కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్య అందించారు. చివరి దశలో ఉన్న లక్షల మంది పేదలకు సరైన వైద్యం అందించారు. పాలమూరు వంటి వలస జిల్లాకు తాగునీటి సదుపాయం కల్పించారు. అనంతపురం జిల్లాతో పాటు తమిళనాడులోనూ తాగునీటి సమస్యను పరిష్కరించారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఏడాదిన్నర పాలనలో గజం స్థలం కూడా ఇవ్వని కూటమి ప్రభుత్వం

– నిస్సిగ్గుగా మూడు లక్షల ఇల్లు నిర్మించామంటూ ప్రకటన: మాజీ ఎమ్మెల్యే సత్తి




**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(అనపర్తి):** ఎన్నికల ముందు ప్రతి పేదవాడికి మూడు సెంట్లు ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి నాలుగు లక్షల సహాయం అందించడం జరుగుతుందని గొప్పలు చెప్పి నేటికి కనీసం గజం స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేసింది జగనన్న అని బాబు 17 నెలల పాలనలో గజం స్థలం కూడా ఇవ్వలేదని అన్నారు.పైగా పేదలకు ఇల్లు కట్టించామంటూ డప్పు కొట్టుకోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే ఆక్షేపించారు. వైయస్సార్సీపి ప్రభుత్వం చేసిన పనులను తామే చేసినట్టు నిసిగ్గుగా కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ పక్కా ఇల్లు ఉండాలని లక్ష్యం తో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్ల పథకం అమలు చేసిందని తెలిపారు. వైయస్ జగన్ సీఎంగా ఉండగా 71.8 వేల ఎకరాల్లో 31. 19 లక్షల ఇళ్ల స్థలాలను మహిళల పేరిట ఉచితంగా ఇవ్వడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే వివరించారు. అంతేకాక వీటి మార్కెట్ విలువ రూ.1.15 లక్షల పైనే అని చెప్పారు. పట్టణాల్లో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలు పేదలకు పంపిణీ చేస్తామని టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని సత్తి విమర్శించారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం..

– దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం..
– డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ..





**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. వేదిక, స్టేజ్, శిలాఫలకం, అతిథుల వసతి, మీడియా సెంటర్, పార్కింగ్, రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు.

అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ ను గుర్తుచేస్తూ, 1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు.

దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, దేశానికి పదేళ్లు ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని, మంత్రివర్గం మరియు అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో, జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని చెప్పారు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు దీనిలో భాగంగా డిసెంబర్ 2న మన జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనం, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కె. సుజాత, పాల్వంచ డీఎస్పీ కె. సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా ప్రచారాన్ని విస్తృతం చేయాలి విభూషణ్ ప్రభుజి.





**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 23:** గీతా మాసం సందర్భంగా శ్రీమద్భగవద్గీత ప్రచారమే ధ్యేయంగా భక్తులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ పిలుపునిచ్చారు. డిసెంబర్ 1 వ తేదీన గీతాజయంతి ఉత్సవాలను ముమ్మరం చేస్తూ వీలైనంత మేరకు ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ మందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన 182 వ నగర సంకీర్తన సత్సంగ సమావేశంలో ఆయన మాట్లాడారు.మార్గశిర మాసం శుక్ల పక్ష ఏకాదశిన జరుపుకొనే గీతాజయంతి అత్యంత శ్రేష్ఠమైనదని, శ్రీ కృష్ణుడు అర్జునునికి గీతాబోధ చేసిన రోజని పేర్కొన్నారు. భగవంతుడిని ఎంత భక్తితో కొలిచినప్పటికిని, భగవన్నామ ప్రచారాన్ని నిర్వర్తించడం శ్రీ కృష్ణుడికి అత్యంత ప్రీతీపాత్రమని సెలవిచ్చారు. సత్వ, రజ, తమో గుణాలన్నిటికి దూరంగా ఉండడం, ఇతరుల పట్ల దయాగుణం కలిగి ఉండడం, ధర్మ పరిరక్షణ తో పాటు సమాజాన్ని ఏ రకంగా తీర్చిదిద్దాలో భగవద్గీత నేర్పిస్తుందని చెప్పారు. భగవద్గీత గ్రంథాన్ని జీవన విధానంగా పేర్కొంటూ భగవద్గీత ఏ ఒక్క మతానికి, జాతికి సంబంధించినది కాదని వ్యాఖ్యానించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాల పట్ల ఆయన సంతోషాన్ని వెలిబుచ్చుతూ అనతికాలంలోనే అత్యున్నత స్థాయికి ఎదిగిందని కితబిచ్చారు. ఈ సందర్భంగా జన్మదినం జరుపుకొంటున్న రిత్విక్, ప్రవళిక చిన్నారులను హరేకృష్ణ మహామంత్రం తో ఆశీర్వదించారు. అంతకుముందు హనుమాన్ మందిరం నుండి రుక్మిణి సమేత పాండురంగస్వామి ఆలయం వరకు పిమ్మట మార్కండేశ్వర వీధిలో శోభాయాత్ర నిర్వహించారు. రసరమ్య కీర్తనలతో, మృదంగ ధ్వనులతో వీధులన్నీ హోరెత్తాయి. కీర్తనలకు అనుగుణంగా భక్తులు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. ఇదే క్రమంలో ప్రతిరోజూ స్థానిక ఆదర్శ విద్యాలయం ప్రాంగణంలో శ్రీల ప్రభుపాదుల మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు వెల్లడించారు. ఉదయం 6.30 గంటల నుండి 7.15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఇందులో భాగంగా పది నిమిషాలు వాకింగ్, పది నిముషాలు కీర్తనలు, డాన్సింగ్, ఏరోబిక్స్ వాటితో శరీర సౌష్టవం కలిగే విధంగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు వివరించారు.

# స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతనిస్తుంది - ఎమ్మెల్యే జారె





**23.11.2025 – ఆదివారం**
**అశ్వారావుపేట ములకలపల్లి**

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో సత్యసాయిబాబా దేవాలయాన్ని సందర్శించి శతజయంతి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం తరపున చీరల పంపిణీ కార్యక్రమం ఈ రోజు అశ్వారావుపేట మండలం వినాయకపురం మరియు ములకలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు ఈ కార్యక్రమాలకు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా మహిళలకు చీరలు అందజేశారు మహిళల అభ్యున్నతికి వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి మహిళా సంఘాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకొస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు అన్ని రంగాలలో మహిళలు మరింతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే తమ సంకల్పమని తెలిపారు అదేవిధంగా ములకలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు

ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు గారు తాండ్ర ప్రభాకర్ రావు గారు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు గారు దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి గారు జూపల్లి రమేష్ గారు బత్తుల అంజి గారు కారం సుధీర్ గారు ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన కొత్తగూడెం జిల్లా వాసి గంధం హారిక..





**తెలుగు – వెలుగు, కొత్తగూడెం :** రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎస్.జి.యఫ్. అండర్ 17 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ చాంపియన్షిప్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు నివాసి గంధం హారిక(17) బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం గెలిచిన హారిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నేడు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలపై గెలిచి బంగారు పతకం సాధించి నేషనల్ పోటిలకు అర్హత సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు లో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన హారిక చిన్నప్పటి నుండి రెజ్లింగ్ పై ఆసక్తి చూపడంతో వ్యవసాయ దారుడైన తండ్రి బాలరాజు, ప్రభుత్వ టిచర్ అయిన సూజత కూతురు హారికను ప్రోత్సహిస్తు ప్రముఖ రెజ్లింగ్ కోచ్ కాశీ హుస్సేన్ వద్ద శిక్షణ ఇప్పించారు. అంచేలు అంచేలుగా ఎదుగుతు హారిక నేడు రాష్ట్రస్థాయి లో బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ అండర్ 17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. హారిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ %చ% వెల్ఫేర్ ఫౌండేషన్ ఛైర్మన్, న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా తో పాటు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం తరుపున ఒలింపిక్స్ లో ఆడి రెజ్లింగ్ లో దేశానికి బంగారు పతకం సాధించాలనేదే తన లక్ష్యం అని గంధం హారిక తెలిపింది. కోచ్ కాశీ హుస్సేన్ కు తనకు సహకారం అందించిన అందరికీ హారిక కృతజ్ఞతలు తెలిపింది.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి.

– జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ శేట్కార్
– సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి
– మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరాల పంపిణీ.



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 23:** మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ శేట్కార్,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గ గ్రామాల స్వయం సహాయక సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కార్ యన్.గిరిధర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.అంతే కాకుండా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను త్వరలోనే అమలుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్,సిడిసి చైర్మన్ ముబీన్,కాంగ్రెస్ పార్టీ ఆయా మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, హన్మంతరావు పాటిల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షద్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# "సప్పా ఎక్స్ లెన్స్" అవార్డు అందుకున్న పడాల సుబ్బారెడ్డి



**తెలుగు–వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి,రాజమహేంద్రవరం):** అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి కి సప్పా ఎక్స్ లెన్స్ అవార్డు - 2025 బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేతుల మీదుగా అందజేశారు.ఆదివారం రాజమహేంద్రవరం సంహిత కన్వెన్షన్ హాల్లో నటరాజ నృత్య నికేతన్ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ నాట్య పండితులు డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ జన్మదినం పురస్కరించుకుని నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవానికి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షునిగా సమాజానికి విశిష్ట సేవలకు గుర్తింపుగా సుబ్బారెడ్డికి ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత పడాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమితి ద్వారా సమాజానికి సేవలు అందించడం గౌరవంగా భావిస్తున్నానని ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. మునుముందు మరిన్ని సేవలు అందించడం జరుగుతుందని సుబ్బారెడ్డి తెలిపారు. పురస్కార గ్రహీత పడాల సుబ్బారెడ్డి కి రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానంద జీ మహారాజ్, అనపర్తి, మండపేట ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్, పలువురు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**కొడిమ్యాల తెలుగు వెలుగు**

కొడిమ్యాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. జై శ్రీమన్నారాయణ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి శిష్య బృందం వారి హరిచరణ్ స్వామి బృందం వారి ఆధ్వర్యంలో

వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు నాగరాజు రమేష్, నిర్మాణ కమిటీ, దాతలు, భక్తుల ఆధ్వర్యంలో విశ్వక్సేనపూజ, పుణ్యావాచనపూజ, అంకురారోపణ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

# మియాపూర్ లో ఘనంగా రెడ్డి వనభోజన

– గున్నాల అనిల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
హైదరాబాద్ మియాపూర్ లోని బి.కె ఎంక్లేవ్ కాలనీ లోని ఆర్ వి గెస్ట్ హౌస్ లో ప్రోగ్రెసివ్ రెడ్డి అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర నలుమూలల నుంచి మరియు ఆంధ్రప్రదేశ్ నుంచి అధిక సంఖ్యలో రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్సిపి నాయకులు పారిశ్రామికవేత్తలు మేధావులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.మాజీ ఎంపీ, మేకపాటి రాజమోహన్ రెడ్డి వైస్సార్ సీపీ రైతు విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి, హెట్రో డ్రగ్స్ డైరెక్టర్ మోహన్ రెడ్డి,అఖిల భారత రెడ్డి అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పరిశ్రమీక వేత్త %మాచీ% రెడ్డి, ఓసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కరణాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, భీమ్ రెడ్డి ప్రసాద్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి శ్యామల రెడ్డి, ఫోక్ పర్సన్ కారుమూరి వెంకట్ రెడ్డి, సాక్షి గ్రూప్ డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి మాట్లాడుతూ ఎవరికి భయపడకుండా నిజాయితీగా దమ్ము ధైర్యంతో నిలబడే కులం రెడ్డి అని అన్ని రంగాలలోనూ రెడ్లకు ప్రత్యేక ప్రాధాన్యంతోందని ఆమె అన్నారు.రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని ఒక రెడ్డి కులానికే కాకుండా అందరిని ఆదుకున్న మహానేత జననేత రాజశేఖర్ రెడ్డి అని ఆమె కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి భారతరత్న ఇవ్వాలంటూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఇందులో అనేకమంది అభిమానులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తో శ్యామల రెడ్డి సందడి చేశారు అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.3

# డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న కు సన్మానం..











భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన తోట దేవి ప్రసన్న ను జిల్లా కాంగ్రెస్ నాయకులు చుంచుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంతోటి.పాల్. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు గుడివాడ రాము. కాంగ్రెస్ నాయకులు పుల్లూరి కుమార్. చీకటి ప్రసాద్. మరియు అంతోటి రాజు తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేసిన దేవి ప్రసన్న నియామకంపై సంతోషం వ్యక్తం చేసిన వారు, పార్టీ బలపడేందుకు ఆమె నాయకత్వం కీలకమని అభినందనలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ హైకమాండ్‌కు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ డీసీసీ ప్రెసిడెంట్ దేవి ప్రసన్న హృదయపూర్వక అభినందలు తెలిపారు.

# హైమస్ట్ లైట్ల ఏర్పాటుతో గ్రామాల్లో రాత్రివేల సౌకర్యవంతంగా ఉంటుంది ౦- ఎమ్మెల్యే జారె





**23.11.2025 – ఆదివారం**
**అన్నపురెడ్డిపల్లి మండలం**
అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం, పెంట్లం గ్రామపంచాయతీల్లో కొత్తగా ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్లను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రివేళ గ్రామాల్లో చీకటి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజలు భయ పడకుండా పిల్లలు వృద్ధులు సురక్షితంగా తిరగడానికి హైమస్ట్ లైట్లు ఉపయోగపడతాయన్నారు అందుకే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వెలుగులు నింపే ఆలోచనతో ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు హైమస్ట్ లైట్ల ఏర్పాటు తో
గ్రామాలు రాత్రిపూట వెలుగులతో మెరిసిపోవడమే గాక రాకపోకలకు ఇబ్బంది ఉండదన్నారు దొంగతనాలు దోపిడీలు ప్రమాదాలు తగ్గుతాయన్నారు
పండుగలు వేడుకలు నిర్వహించడానికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు
ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కరాటే ఛాంపియన్ పోటీలు

## – రికార్డు ప్రతిభ చూపిన విద్యార్థులు

**కొడిమ్యాల తెలుగు వెలుగు**
హైదరాబాదులో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన లిమకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పాల్గొన్న 30 నిమిషంలో 600 రౌండ్ ఆఫ్ కిక్ లు కొట్టి రికార్డ్ సాధించారు. మల్యాల ఎక్స్ రోడ్డు లాస్య స్కూల్ స్టూడెంట్స్ 15 మంది, ప్రణవి , రేష్మిత, మహేష్, అర్చన, రోహిత్, నిర్భయ, %బా% నవనీత్, చంద్ర హర్ష, సైనా, నిత్యశ్రీ, ఇషిక, %బా% మన్విత్, చరణ్, శ్రియన్స్ చెప్పాల్ గ్రామానికి చెందిన స్కూలు విద్యార్థులు 9 మంది పీసరి నిహాల్, పీసరి హర్షవర్ధన్ స్నేహ శ్రీ, శారల సిద్దార్థ, గంగాధర శ్రీనివాస్, మల్లికార్జున్, బరిగే దీపిక, బరిగే పావని, లక్ష్మీరాజ్యం, టోటల్ 24 మంది స్కూల్ స్టూడెంట్స్ లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు కరాటే మాస్టర్ బరిగే,లక్ష్మీరాజ్యం తెలిపారు.

# సత్య సాయి చూపిన మార్గం ఆనందదాయకం



**– ఘనంగా ముగిసిన సత్య సాయి శత జయంతి వేడుకలు**
**– అలరించిన మహావాది సోదరుల సంగీత విభావరి**

**మంథని తెలుగు వెలుగు**
భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భక్తులకు చూపిన మార్గం ఆనందదాయకమని, ప్రతి ఒక్కరూ ప్రేమతో జీవించాలని ఆయన కోరుకునే వారని మంథని సత్య సాయిబాబా సేవా ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ గంగా



రాధా కిషన్ అన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ముగింపు సందర్భంగా సంగీత విభావ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా శతా బాబా శత జయంతి ఉత్సవాల్లో భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు. సంగీత సంగీత విభావరి కార్యక్రమంలో గాయకులుగా మహావాది సుధీర్, విజయ్ సోదరులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే చివరి రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, నిరుపేదలకు దుస్తులు, మందులు అంద చేసినట్లు ఆయన తెలిపారు.

**అలరించిన మహావాది సోదరుల భక్తి గీతాలు**

శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయంలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమంలో ప్రముఖ క్రికెట్ కామెంటేటర్లు, క్రీడా విశ్లేషకులు మహావాది సుధీర్, విజయ్ సోదరులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతో ఆకట్టుకుంది. గాయకులుగా వారు పాడిన హిందీ, తెలుగు భక్తి పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా ప్రముఖ గాయకుడు స్వర్గీయ కిషోర్ కుమార్ ఆలపించిన భక్తి పాటలు వీరు ఎంతో మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండా శంకర్, అష్టదని గంగాధర్, రామడుగు మారుతి, మేడగోని రాజమౌళి గౌడ్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజం, నల్లగొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్, రామడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలోనే చట్టాల మార్పిడి

**–బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**

**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు విలేఖరి:**
భారత ప్రభుత్వం 49 చట్టాలను, 4 చట్టాలుగా మార్చడం ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా కార్మిక హక్కులను పరిరక్షించే విధంగా, పరిశ్రమల ప్రగతికి దేశ అభివృద్ధికి ఆదర్శంగా ఉన్నాయని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. ఆదివారం ప్రెస్ భవనలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. .. కొత్తగా వచ్చిన నాలుగు చట్టాలపై కొంత అవగాహన కోసం వివరణ ఇవ్వనున్నామని తెలిపారు. మొత్తం 49 కార్మిక చట్టాలను కొత్తగా 4 చట్టాలుగా కలపడం ఏకీకరణ జరిగిందన్నారు.
ఏకీకృత పాత చట్టాలు ఉద్యోగుల రాష్ట్ర భద్రత చట్టం, ఉద్యోగుల భవిష్యనిధి చట్టం, ఉద్యోగుల పెన్షన్ చట్టం,




ప్రసూతి కల్యాణ చట్టం, ఇలా మొత్తం 9 పాత చట్టాలను ఒకటిగా చేసారని తెలిపారు. ఇలా మొత్తం 13 పాత చట్టాలను కలిపారని తెలిపారు.
కొత్త చట్టమే వృత్తి భద్రత, ఆరోగ్యం, మరియు పని పరిస్థితుల కోడ్ 2020.4 కొత్త చట్టాలు మొత్తం 170 రంగాలకు వర్తిస్తాయన్నారు.
కార్మిక హక్కుల సంరక్షణ ప్రభుత్వ రంగ సంస్థల పురోగతి దేశ అభివృద్ధి తదితర అంశాలను పారదర్శకంగా ఆదర్శవంతమైన చట్టాలుగా ఉన్నాయని తెలిపారు. కానీ ఇతర యూనియన్ నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే చట్టాలు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని కార్మికులకు వివరిస్తున్నారని తెలిపారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా ప్రజాస్వామ్య పద్ధతిలోనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు పొన్నమనేని వేణుగోపాలరావు, మాదాసి రవీందర్, వడ్డేపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, నీలం రవి, అబ్బో శివాజీ, ధరావత్ లింగం నాయక్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని అన్ని గ్రామాలలో చీరల పంపిణీ...

**– పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

**బెజ్జంకి, తెలుగు వెలుగు**
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఆదివారం అన్ని గ్రామాలలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళల సాధికారతనే లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.
ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పలు పథకాలు అమలు చేస్తున్నారని నాయకులు ఈ సందర్భం గా పేర్కొన్నారు. మహిళల పేర్లపైనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు



పెట్రోల్ బంకులు, బస్సులు కేటాయించడం ఈ దిశలో భాగమని తెలిపారు. గత ప్రభుత్వంలా కాకుండా మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తోంది ప్రభుత్వం అని వివరించారు.
కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోనాల పద్మ, లింగాల శ్రీనివాస్, రొడ్డ మల్లేశం, ఐలేని మహేందర్ రెడ్డి, ఎలిగే శ్రీలత, సతీష్, జెల్ల ప్రభాకర్,



కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఉప సర్పంచ్ బండి వేణు, సీనియర్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి, బోనగం రమేష్, ఇష్కిల్ల ఐలయ్య, దోనే శ్యామ్, గుబిరె చంద్రం, సిసి తిరుపతి, మరియు సిఏ లు అంజలి, విజయలక్ష్మి, భారతి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**బెజ్జంకి, తెలుగు వెలుగు**
రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా యువతకు ఉద్యోగ%-%ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ విమర్శించారు. యువతకు భరోసాగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం ఏమైందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ పథకానికి 600 కోట్ల బడ్జెట్ కేటాయించి, మార్చి 15 నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఏప్రిల్ 5 చివరి తేదీగా ప్రకటించినప్పటికీ జూన్ 2న విడుదల చేయాల్సిన అభ్యర్థుల జాబితా ఇప్పటికీ




వెలువడకపోవడం విచిత్రమని అన్నారు.
రాష్ట్రంలో 45 లక్షల నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయక ప్రభుత్వం భవిష్యత్తులతో ఆటలాడుతోందని మహేష్ విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో చేసిన జాబ్ క్యాలెండర్ హామీలు కూడా అమల్లోకి రాలేదని దుయ్యబట్టారు.
నిరుద్యోగ యువత చీకటిలో మగ్గకుండా వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి, ఖాళీలకు నోటిఫికేషన్లు జారీ చేయడంతో పాటు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రొడ్డ చరణ్, అంతటి రాకేష్, కట్కూరి నరేష్, అంతటి నరేష్, లడే నరేష్, సంగెం కృష్ణ, ఎల్ రవి, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా-సేవనంపై పోలీసులు కఠిన చర్యలు

**– ఇద్దరు నిందితులు అరెస్టు**
**– జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు**

**బెజ్జంకి, తెలుగు వెలుగు**
బెజ్జంకి గ్రామ పరిసర ప్రాంతంలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తూ ఉన్న ఇద్దరు వ్యక్తులను స్థానిక పోలీసులు పట్టుకున్నట్లు ఏ ఎస్సై శంకర్ రావు తెలిపారు. ముత్తన్నపేట గ్రామానికి చెందిన కనగండ్ల అజయ్, ఇల్లంతకుంట మండలంలోని సోమవారం పేట గ్రామానికి చెందిన తడకపల్లి శేఖర్ ను సోమవారం బెజ్జంకి పోలీసు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు వీరి గత నడవడికను పరిశీలించగా, ఇద్దరూ నిత్యం గంజాయి సేవించడంతో పాటు విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు. నిందితుడు




అజయ్ 2022లో కూడా గంజాయి కేసులో అరెస్టయి జైలుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. తడకపల్లి శేఖర్‌పై ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే మూడు గంజాయి కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. ఈ కేసును సిద్దిపేట రూరల్ సీఐ ఎం. శ్రీను పర్యవేక్షణలో, రాజగోపాల్పేట ఎస్సై టి. వివేక్, చిన్నకోడూరు ఎస్సై సైఫ్ లు విచారించి, నిందితులిద్దరినీ జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.
గంజాయి విక్రయించినా, సేవించినా ఎవరికీ మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినా, ఉపయోగించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారదాత పేరును గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.
యువత గంజాయి బానిసకు గురై భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని హెచ్చరిస్తూ, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్సై ఎస్. శంకర్‌రావు సూచించారు.

# ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు




## - బెజ్జంకిలో ఆధ్యాత్మికోత్సాహం

**బెజ్జంకి, తెలుగు వెలుగు**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సంబరాలు బెజ్జంకిలో అంకురార్పణలాగే ప్రారంభమై, భక్తి ప్రబోదంతో ముగిశాయి. స్థానిక సత్యసాయి భజన మండలి, సత్యసాయి గురుకుల విద్యానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తజన సందోహం ఊరంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.
ఉదయం సుబ్రహ్మణ్య ముహూర్తంలో ప్రత్యేక పూజలు, వేదపారాయణంతో ఉత్సవాలు శుభారంభం అయ్యాయి. అనంతరం గ్రామ వీధుల మీదుగా సాగిన శోభాయాత్ర విశేష ఆకర్షణగా నిలిచింది. శోభాయాత్రలో భగవాన్ సత్యసాయి బాబా చిత్రాన్ని కళాత్మకంగా అలంకరించి ఏర్పాటు చేసిన పల్లకిని భక్తులు భజన చేసుకుంటూ మోసుకెళ్లారు. "సాయి రామ %-% సాయి రామ" ధ్వనులతో పరిసరాలు



మారుమ్రోగగా, సాయితత్త్వం ప్రతిబింబించే తీర్థపాత్రలు, ధర్మధ్వజాలు ఊరికి ఆధ్యాత్మికను చాటిచెప్పాయి.
ఆ తరువాత జరిగిన సామూహిక భజనల్లో స్థానిక మహిళా, పురుష భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భజనగీతాల్లో ప్రేమ, శాంతి, ధర్మ, సత్య, అహింసల సందేశాలు సుగంధంలా వ్యాపించాయి. సాయిబాబా దివ్యచరితాంశాలను స్మరించుకుంటూ జరిగిన పారాయణం భక్త హృదయాలను పరవశింపజేసింది. మహా మంగళ హారతి సందర్భంగా ఆలయ ప్రాంగణం దీపాలతో వెలిగిపోయి, భక్తుల కీర్తనలతో దేవాలయ వాతావరణం దివ్యానందాన్ని అందించింది.
సాయంత్రం నిర్వహించిన ఊయల సేవలో భగవాన్ విగ్రహాన్ని సువర్ణోత్సవానికి తగినట్టుగా పుష్పాలతో అలంకరించారు. సేవా భావంతో భక్తులు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు అన్నసమారాధనను ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేయడం భక్తుల ప్రశంసలను అందుకుంది.



సాయిబాబా ఆధ్యాత్మిక సందేశమైన మానవ సేవే మాధవ సేవ" భావాన్ని ప్రతిబింబించేలా ప్రేమ, శాంతి, సేవలతో నిండిన ఈ శత జయంతి ఉత్సవాలు బెజ్జంకి ప్రాంతంలో ఆధ్యాత్మికోత్సాహాన్ని మరింతగా పెంచాయి. భక్తులు ఈ వేడుకలు తమ జీవితాల్లో ఓ శాంతి సుభిక్షతలకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు.

# సత్య సాయి చూపిన మార్గం ఆనందదాయకం

## - ఘనంగా ముగిసిన సత్య సాయి శత జయంతి వేడుకలు
## - అలరించిన మహావాది సోదరుల సంగీత విభావరి

**మంథని తెలుగు వెలుగు**
భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భక్తులకు చూపిన మార్గం ఆనందదాయకమని, ప్రతి ఒక్కరూ ప్రేమతో జీవించాలని ఆయన కోరుకునే వారని మంథని సత్య సాయిబాబా సేవా ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ గంగా రాధా కిషన్ అన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ముగింపు సందర్భంగా సంగీత విభావ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా శతా బాబా శత జయంతి ఉత్సవాల్లో భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు.
సంగీత సంగీత విభావరి కార్యక్రమంలో గాయకులుగా



మహావాది సుధీర్, విజయ్ సోదరులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే చివరి రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, నిరుపేదలకు దుస్తులు, మందులు అంద చేసినట్లు ఆయన తెలిపారు.

### అలరించిన మహావాది సోదరుల భక్తి గీతాలు

శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయంలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమంలో ప్రముఖ క్రికెట్ కామెంటేటర్లు, క్రీడా విశ్లేషకులు మహావాది సుధీర్,



విజయ్ సోదరులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతో ఆకట్టుకుంది. గాయకులుగా వారు పాడిన హిందీ, తెలుగు భక్తి పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా ప్రముఖ గాయకుడు స్వర్గీయ కిషోర్ కుమార్ ఆలపించిన భక్తి పాటలు వీరు ఎంతో మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండా శంకర్, అష్టదని గంగాధర్, రామడుగు మారుతి, మేడగోని రాజమౌళి గౌడ్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజం, నల్లగొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్, రామడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహిళలను ఉన్నత స్థానంలో నిలుపుతాం







## - మహిళలంతా ఐక్యంగా ఉండాలని సందేశంతో చీరల పంపిణీ
## - మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తాం
## - రాష్ట్ర, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, సైదా పూర్ తెలుగు వెలుగు నవంబర్ 23**
చిగురుమామిడిలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాళ్ళో "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు.
మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్



ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. మహిళలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.
ఇంటింటి సర్వే చేసిన సమయంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన కుటుంబాల్లో ఎక్కువ మంది చదువుకున్న వారేనని సర్వేలో తేలిందని తెలిపారు. అందువల్ల మహిళలు తమ పిల్లల చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, మరో సంవత్సరం మరో దఫా ఇండ్ల మంజూరు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.

**అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.**

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి చిగురుమామిడి మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత తదితరులు పాల్గొన్నారు.

**సైదాపూర్ లో...**

సైదాపూర్ లోని విశాల సహకార పరపతి సంఘం ఫంక్షన్



హాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉచిత బస్సు, గృహలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఇప్పటికే ఆర్థిక చేయూతనిచ్చామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించి వారు ఆర్థిక బలోపేతం అయ్యే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు.
18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు అందించే బాధ్యత మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలని కోరారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు.
సైదాపూర్ మండల ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్వరలో ఉచిత వైద్య క్యాంపులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష, కళ్ళకు సంబంధించిన పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలను ఉచితంగా చేయిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.
అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డి ఆర్ డి ఓ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్యారాణి తదితరులు

# ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు:**
పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ 24వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. ఆలయ గురుస్వామి అద్దెంకి సారంగాచారి, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండే ఆధ్వర్యంలో ఉ. 6 గంటల నుండి గోపూజ,గురు ప్రార్ధన, గణతి పూజ, స్వస్తిపుణ్యాహవాచనం నాంధీ పంచగవ్య ప్రాశన,మాలాధారణ అఖండ దీప స్థాపన, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశము, నవగ్రహ, యోగిని,వాస్తు, క్షేత్రపాలిక, సర్వతో భద్ర మండల దేవత స్థాపన మూలమంతా జప తర్పణాదులు
గణపతి, నాగరాజ్ స్వామికి పల పంచామృతాభిషేకములు, హెూమం తదితరపూజలు నిర్వహించారు. ఆనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైన విద్యార్థి

**కోరుట్ల, తెలుగు వెలుగు**




పట్టణంలోని మైనార్టీ స్కూల్, కళాశాల కు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైనట్లు మైనార్టీ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ జి.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ ఇటీవల వెల్లులలోని జడ్.పి.హెచ్.ఎస్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 17 ఖో-ఖో పోటీలలో మైనార్టీ స్కూల్, కళాశాల లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎం.ఈ.సి విభాగంలో చదువుతున్న వి.పార్థసారథి అత్యంత ప్రతిభ కనబరిచాడు. కాగా ఈ నెల 24నుండి 25వరకు యాదాద్రి భువనగిరిలో జిల్లాలో జరగే రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైన పార్థసారథిని మైనార్టీ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్ శంకర్, ఆంగ్ల ఉపాధ్యాయులు ఖాజా మోహియుద్దీన్, పీఈటి రాజేష్ కుమార్, ఆనందం, ఉపాధ్యాయులు ఆదివారం అభినందించారు.

# రూ.20 వేల కోసం ఇంటికి వచ్చి సూటిపోటి మాటలు.. భరించలేక..



మైక్రో ఫైనాన్స్ నిర్వహకులు ఆగడాలు శృతిమించుతున్నాయి. వీళ్ల వేధింపులకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది. అధిక వడ్డీలకు డబ్బులు ఇవ్వడం.. అవి కట్టాలని తీసుకున్న వారిపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేయడం..అప్పు తీసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి నానా హంగామా చేయడంతో.. అవమాన భారం భరించలేక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు..ఇలాంటి ఘటనే తాజాగా మెదక్ జిల్లాలో చోటు చేసుకుంది.. తూప్రాన్ పట్టణంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వరలక్ష్మి అనే మహిళ నవంబర్ 23, ఆదివారం స్థానిక పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆమె మైక్రో ఫైనాన్స్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలు బంధువులు తెలిపారు..మేడ్చల్ లోని ఫైవ్ స్టార్ అనే మైక్రో ఫైనాన్స్ నుండి నాలుగు లక్షలు,తూప్రాన్ పట్టణంలోని క్రిష్ బ్యాంక్ మైక్రో ఫైనాన్స్ నుంచి 80 వేల రూపాయలు అప్పు తీసుకుందని. అయితే ఆదివారం ఉదయం క్రిష్ ఫైనాన్స్‌కి చెందిన ఏజెంట్లు వరలక్ష్మి ఇంటి వద్దకు వచ్చి బకాయి ఉన్న 20,000 రూపాయలు వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేస్తూ,ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. దీంతో చెరువులో దూకి తనువు చాలించింది.
గత కొద్దిరోజులుగా ప్రతిసారి ఇంటి వద్దకు ఫైనాన్స్ ఏజెంట్లు రావడం.. డబ్బుల కోసం తీవ్రంగా ఒత్తిడి చేసేవారని.. అందుకే బలవ్మరణానికి పాల్పడిందని బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. వరలక్ష్మి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొండెక్కిన కోడిగుడ్డు.. గత నెలలో 6 రూపాయలు.. ఇప్పుడేమో..!

కూరగాయలు భగ్గుమంటున్నాయి. ఏది పట్టుకున్నా కిలో వందను టచ్ చేస్తోంది. ఐదొందల నోటు బైటికి తీస్తే చేతిసంచి కూడా నిండడం లేదు. ఏదో ఆల్టర్నేటివ్ ఉంది కదా అని కోడిగుడ్డు వైపు చూద్దామన్నా అది కూడా టచ్‌మీ నాట్ అంటోంది. ఎస్.. తెలుగు రాష్ట్రాల్లో కోడిగుడ్డు కొండెక్కి కూర్చుంది. చవకైన పౌష్టికాహారం కదా అని నాలుగ్గుడ్లు తెచ్చుకుని ఉడకేసుకుందామంటే మధ్యతరగతి కుటుంబాలకు అదీ కూడా అందను పొమ్మంటోంది.
నమ్మండి నమ్మకపోండి%ొ% ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో ఒక్కో కోడిగుడ్డు ధర 8 రూపాయలు. గత నెలలో ఇదే గుడ్డు 6 రూపాయలు. ఇప్పుడు ఎనిమిదైంది. మరో నెలరోజులాగితే ఎంతౌతుందో అంచనాలకు అందడం లేదు. రోగనిరోధక శక్తి పెరుగుతుందని రోజుకొక గుడ్డు తినడం అలవాటుగా మార్చుకోవాలని డాక్టర్లు చెబుతారు. కానీ, కోడిగుడ్డు ధరలు మాత్రం అందుబాటులో లేవు. హైదరాబాద్ మార్కెట్లలో 100 గుడ్ల ధర 645 రూపాయలు. రవాణా ఖర్చులూ గట్రా కలిపి రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ఎనిమిది రూపాయలు పలుకుతోంది. సడన్‌గా గుడ్డు ధరలు ఎందుకు పెరిగాయో తెలుసుకుందాం పదండి..

# ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ

» క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలి
» మారథాన్ పోటీ నిర్వహణతో దేశవ్యాప్తంగా జిల్లా ఖ్యాతి
» విజయ డెయిరీకి పూర్వవైభవం తీసుకువస్తాం
» హనుమకొండలో వరంగల్ ట్రై సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హాఫ్ మారథాన్ పోటీల ప్రారంభోత్సవంలో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
» కాళోజి కళా క్షేత్రం వద్ద మారథాన్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి






**తెలుగు వెలుగు, చీఫ్ బ్యూరో, నవంబర్ 23**
ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం ఉదయం నాయిని విశాల్ ఫౌండేషన్, క్రెడాయి వరంగల్, తెలంగాణ రన్నర్స్, కియాన్ ఇన్ ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్-2025ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరుల సమక్షంలో హాఫ్ మారథాన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించు కోవాలన్నారు. జీవితంలో సంతోషంగా ఉండాలని.. సంతోషంగా ఉంచాలని పేర్కొన్నారు. క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. హనుమకొండలో నిర్వహిస్తున్న మారథాన్ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్రంలోనే 4వ క్రీడా పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు కేటాయించారని తెలిపారు. యువత, విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడి, న్యూనతకు లోనవుతున్నారని అన్నారు. మత్తు వదిలి మైదానాలకు చేరాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో క్రీడా పాలసీని అమలు చేస్తున్నారని, దీంతో రాష్ట్రంలోని వేలాది మైదానాలను క్లీన్ చేస్తున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దే విధంగా అంతర్జాతీయ కోచ్ లను తీసుకువచ్చి క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడినుండే దేశానికి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా చేస్తామన్నారు. మారథాన్ లో పాల్గొంటున్న క్రీడాకారులు నీలిరంగు టీ షర్టులు ధరించి పరిగెడుతుంటే వరంగల్ కు బ్లూ పెయింట్ వేసినట్టు ఉందన్నారు. మారథాన్ నిర్వహణతో మంచి వాతావరణాన్ని జిల్లా నుండి రాష్ట్రానికి తద్వారా దేశానికి పరిచయం చేసినట్లయిందని అన్నారు. తాను రంజీ గేమ్స్ ఆడుతున్న సమయంలో తన తల్లిదండ్రులు ఎందుకు ఆటలాడుతున్నావని తిట్టేవారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో తమ పిల్లలు ఎందుకు ఆటలు ఆడడం లేదని తల్లిదండ్రులు బాధపడుతున్నారని అన్నారు. తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. దాదాపు 35 కోట్ల రూపాయలతో విజయ డెయిరీని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.నాయిని విశాల్ ఫౌండేషన్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మారథాన్ లో పాల్గొనేందుకు వేలాదిమంది వచ్చారని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మారథాన్ నిర్వహణతో జిల్లాకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా నిర్వహించేందుకు ఆసక్తి ని చూపిస్తున్నారని తెలిపారు. మారథాన్ నిర్వహణలో సహకరించిన స్పాన్సర్లకు ధన్యవాదాలు తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ ను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు.
వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ.. జిల్లాలో మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ప్లేయర్, మంత్రి వాకిటి శ్రీహరి రంజీ ప్లేయర్ అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఇలాంటి స్పోర్ట్స్ ఈవెంట్లు దోహదపడతాయన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది ఇలాంటి ఈవెంట్లలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. చారిత్రక వరంగల్ నగరంలో దాదాపు మూడు వేలమంది పాల్గొంటున్న మారథాన్ ఈవెంట్ ను నిర్వహించడం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. మారథాన్ నిర్వహణతో జిల్లాఖ్యాతి మరింత వ్యాప్తి చెందుతుందన్నారు. సమావేశం అనంతరం 5కె మారథాన్ ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించి పరుగులో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాయల ఛైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, క్రెడాయి ప్రతినిధులు, రాష్ట్రంలోని జిల్లాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అథిలెట్స్ 5, 10, 21 కె రన్ మారథాన్ లో పాల్గొన్నారు.

# పసునూరు గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్ర భవనానికి భూమి పూజ



**మేడిపల్లి..జగిత్యాల తెలుగు వెలుగు నవంబర్ 23**
పసునూరు గ్రామములో వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సర్ అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి గాను శంకుస్థాపన చేయడము జరిగింది.
ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మరియు ఐ సి డి ఏస్ సి డి పి ఓ మమత మేడం , సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి,మండలంలోని పలు గ్రామాల ప్రజా నాయకులు,అలాగే మండల స్థాయి అధికారుల తో పాటు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది .
వెంకట్రావుపేట గ్రామం లోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో గల చిన్నారులకు అన్న ప్రసన్న,అక్షరాభ్యాసం సి డి పి ఓ మేడం, సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో సిడిపిఓ మామత మేడం సూపర్వైజర్ భాగ్యలక్ష్మి , అంగన్వాడి టీచర్లు జ్యోతి, రాజేశ్వరి, ముంతాజ్ బేగం, ఆయాలు, తల్లులు,




పిల్లలు, హక్కుదారులు అందరూ పాల్గొనడం జరిగింది.

# హన్మకొండలో తులిప్ కన్వెన్షన్ & బాంక్వెట్ హాల్ ఘనంగా ప్రారంభం

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 23**
హన్మకొండ కె.ఎల్.ఎన్. రెడ్డి కాలనీ ప్రధాన రోడ్ లో తులిప్ కన్వెన్షన్ & బాంక్వెట్ హాల్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ హాల్‌ను ఓనర్స్ షేక్ సయ్యిద్, మహమ్మద్ హుస్సేన్ షరీఫ్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కాజీపేట దర్గా పీఠాధిపతి, తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా సజ్జదా నషీన్, అలాగే షేక్ బషీర్ అహ్మద్ ఇస్లామీయ ఎడ్యుకేషనల్ సొసైటీ కాలేజీ ఛైర్మన్ హాజరయ్యారు. ఇద్దరూ కలిసి రిబ్బన్ కట్ చేసి కన్వెన్షన్ హాల్‌ను ఆరంభించారు. అత్యాధునిక వేదిక, విస్తృత పార్కింగ్, వివాహాలు-సదస్సులు-సాంస్కృతిక




కార్యక్రమాలకు అనువైన సౌకర్యాలతో హాల్‌ను నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి వరంగల్ నగరానికి చెందిన పలువురు మతపెద్దలు, ప్రముఖులు, సామాజిక నాయకులు, స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖుస్రో పాషా తులిప్ హాల్ నిర్వాహకుల్ని అభినందిస్తూ, “ఇలాంటి ఆధునిక సదుపాయాలతో కూడిన వేదికలు సామాజిక-సాంస్కృతిక కార్యక్రమాలకు మరింత ఉపయోగపడతాయన్నారు. హాల్ నిర్వాహకులు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, వివాహాలు, విందులు, సమావేశాలు, మత-సాంస్కృతిక కార్యక్రమాల కోసం అత్యాధునిక సదుపాయాలతో ఈ హాల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మరాఠీ మహాసంఘ్ ఆధ్వర్యంలో.. బిజెపి నేత రాంచందర్ రావు కు ఘన సత్కారం

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో,నవంబర్ 23**



బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ను మరాఠీ మహాసంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. మరాఠీ మహాసంఘ్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు మనోజ్ మొగల్గిద్ది, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ దేశ్‌పాండే నేతృత్వంలో తెలంగాణ సారస్వత్ పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంచందర్ రావు ను పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు సన్మానించారు. మరాఠీ సాహిత్య పరిషత్, మరాఠీ గ్రంథ్ సంగ్రహాలయ, తత్వ ఆర్ట్స్, సోహం థియేటర్, ఇతర ప్రముఖ మరాఠీ సంస్థలు రాంచందర్ రావును ఆయన విశిష్ట ప్రజా సేవ మరియు సమాజానికి చేసిన కృషికి సంయుక్తంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి. ఉమా మహేంద్ర, బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావుతో సహా అనేక మంది ప్రముఖులు, మరాఠీ సమాజానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.
శ్రీ మ్యూజికల్ గ్రూప్ నిర్వహించిన ఉత్సాహభరితమైన సంగీత కార్యక్రమంతో వేడుక ముగిసింది. వేడుకలకు పండుగ సాంస్కృతిక స్పర్శను జోడించిన శ్రావ్యమైన మరాఠీ, హిందీ పాటలను ప్రదర్శించారు.

# అశోక చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తెలుగు వెలుగు, చీఫ్ బ్యూరో, నవంబర్ 23**
హన్మకొండ అదాలత్ అస్సంత భవన్‌లో ఏర్పాటు చేసిన అశోక చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌ను ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. “సమాజంలో అశ్రయాన్ని కోల్పోయిన చిన్నారులకు రక్షణ, విద్య, శ్రేయస్సు కల్పించడం ప్రతి ప్రభుత్వానికి ప్రజాసమాజానికి బాధ్యత. పిల్లలు దేశ భవిష్యత్తు. వారి అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుంది. ఈ కేంద్రం చిన్నారుల సంపూర్ణ అభివృద్ధికి దోహదపడాలి. అవసరమైన సహాయం




అందించేందుకు నేను వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ ముందుంటాను” అని పేర్కొన్నారు. అదేవిధంగా అధికారులు, సిబ్బంది పిల్లల సంక్షేమంపై పూర్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమాకాంత్ రెడ్డి తో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మోషన్ టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన

⊙ పరీక్షకు 800 మంది విద్యార్థులు హాజరు, వీరిలో 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య
⊙ డిసెంబర్ 1న ఫలితాలు
⊙ మోషన్ జూనియర్ కాలేజీ ఛైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 23**
హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ & నీట్ జూనియర్ కాలేజీ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం మోషన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు దాదాపు 800 విద్యార్థులు హాజరైయ్యారని మోషన్ కాలేజీ ఛైర్మన్ వడ్లకొండ



వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. దేశంలోని ఐఐటీ, నీట్ కోచింగ్ కు అగ్రగామి విద్య సంస్థ ఆయన కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ దేశ వ్యాప్తంగా.. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని, వీరిలో 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2 కోట్ల 50 లక్షల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు, అలాగే హన్మకొండ సెంటర్ నుండి మెరిట్ సాధించిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి లాప్ టాప్, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఐపాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పరీక్ష ఫలితాలు డిసెంబర్ 1వ తేది ప్రకటించనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ




బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, పాఠక్, సురేందర్, మిథున్, కాలేజీ సిబ్బంది రాజు, రమేష్, లక్ష్మణ్, సుమన్, మౌనిక, ఉమ, కుమార్, నాగరాజు, సురేందర్, మనోహర్, వెంకట్, రంజిత్, అనిల్, సంతోష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పొనగంటి బుచ్చయ్య కు నివాళు లర్పించిన యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్, నేతలు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 23**
జమ్మికుంట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య సోదరుడు పొనగంటి బుచ్చయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్, నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొనగంటి బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు



లర్పించారు. వారి వెంట పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# అంజన్ కుమార్ కు క్రీడా సంఘాల అభినందన.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 23**



కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారులు వి .అంజన్ కుమార్ ను క్రీడా సంఘాల ప్రతినిధులు ఆదివారం అభినందించారు. ఈ మేరకు కరీంనగర్ లో తెలంగాణ యోగ అసోసియేషన్ ఇన్చార్జి ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు, కార్యదర్శి బి. మల్లేశం గౌడ్ ,వెంకటరమణ ,గంపల శ్రీనివాస్ తదితరులు అంజన్ కుమార్ కు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. అంజన్ కుమార్ హ్యాండ్బాల్ క్రీడలో సబ్ జూనియర్ , జూనియర్ వివిధ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొని 1988లో మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధిలో క్రీడాకారుల సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ప్రత్యేకించి నగరంలో క్రీడల అభివృద్ధికై కృషి చేయనున్నట్లు చెప్పారు.

# రెండవసారి జిల్లా అధ్యక్షుడిగా మక్కాన్ సింగ్ ఎన్నిక పట్ల సంబరాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 23:**



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రెండవసారి ఎన్నికైనందుకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సామాన్య కార్యకర్త నుండి యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ లో క్రియాశీలక పాత్ర పోషించి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి శిష్యునిగా షాప్ చైర్మన్ గా పనిచేసి అందరి మన్ననలు పొందడం జరిగింది. తర్వాత 2023 సాధారణ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఏఐసీసీ అవకాశం కల్పించారు. అధ్యక్ష పదవికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలువ లింగస్వామి, మహంకాళి స్వామి, రవికుమార్, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, నాయిని ఓదెలు యాదవ్, ఆడెపు రవి, బుచ్చిరెడ్డి, దూళికట్ట సతీష్, గడ్డం శ్రీనివాస్, సన్నీ, పంజా శ్రీనివాస్, ఫజల్, దశరథం, బూర్ల శ్రీనివాస్, వంశీ, కుంటసది, నాగభూషణం గౌడ్, గుమ్మడి రవితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాలెల్మ లో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

-యువ సేన యూత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో
-గడి కాడి యాదగిరి యువ సేన యూత్ అధ్యక్షులు

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**



అందోలు మండలంలోని తాలెల్మ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దూదేకుల ఉమర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు పదిహేను రోజుల క్రితం మృతి చెందాడు ఈ సందర్భంగా గ్రామ యువసేన యూత్ అధ్యక్షులు గడి కాడి యాదగిరి మాట్లాడుతూ ఉమర్ గత కొంత కాలంగా జోగిపేట పట్టనంలొ తోపుడు బండి పై పళ్ల వ్యాపారం చేస్తూ మరో పక్క ఇతర పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారని ఆయన చెప్పుకొచ్చారు ఉమర్ అకాల మరణం తెలుసుకున్న యువ సేన యూత్ సభ్యులు ఆ పేద కుటుంబానికి వారికి సాధ్యమైనంత ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకొని ఉమర్ కుటుంబానికి (5000)ఐదు వేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శాబది రవి వర్కింగ్ ప్రెసిడెంట్ బోడోల్ల శంకర్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముస్తఫా సెక్రటరీ మహమ్మద్ దస్తగీర్ ట్రెజరరీ బోడోల్ల దత్తు సింగూరి మధు యూత్ సభ్యులు నామ రాజశేఖర్ నిర్మల కిరణ్ కవ్వంపల్లి బక్కప్ప మంగళ విశ్వనాథం మంగలి శంకర్ గౌరీల మల్లేశం వీరేశం శివచందర్ మల్లేశం మహేష్ మల్లేశం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# బైకు దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 23:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కండేయకాలనీలో ఈ నెల 17న అర్ధరాత్రి జరిగిన బైకు దొంగతనం కేసులో సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై కే.రమేష్, క్రైమ్ పార్టీ సిబ్బంది కేసును చేదించి ఆదివారం అమర్వాది మందమర్రికి చెందిన నిందితుడు చెరుకుల సాయిచరణ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడి నుండి దొంగిలించబడిన రాయల్ ఎన్ఫీల్డ్ బండిని రికవరీ చేశారు.

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు..ప్రణవ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో - గల మానేరు వాగు చెక్ డ్యామ్ కూల్చడంపై విచారణ కొనసాగుతుంది,బాధ్యులపై కఠిన చర్యలు..

**- మరమ్మత్తుల కోసం నిధులు కేటాయిస్తాం..**

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ప్రణవ్.**





జమ్మికుంట మండల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల పరిమిల సొసైటీ చెక్ డ్యాం నష్టం వాటిల్లడం బాధాకరమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున శంభునిపల్లి పరిధిలోని చెక్ డ్యాంను ఆయన స్వయంగా వెళ్ళి పరిశీలించి,స్థానిక రైతులతో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగంగా ఉండే చెక్ డ్యాం నిర్మాణం ఇలా నష్టం వాటిల్లడం పట్ల పూర్తి స్థాయి నివేదిక రాగానే బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,దాంట్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని వారు సానుకూలంగా స్పందించారని తక్షణమే మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తా అని తెలపడం జరిగిందని,ఈ విషయమై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో మాట్లాడమని,ఆయన కూడా సంఘటన స్థలాన్ని పరిశీలిస్థారని అన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు, బాంబ్ స్క్వాడ్,పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారని,రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మానేరు చెక్ డ్యామ్ నాసిరకం కాంట్రాక్టు పనులతో కూలిందా..?

- ఇసుక మాఫియా కుట్ర చేసిందా....?విచారణ జరిపి నిగ్గు తేల్చాలి....?
- శంభనపల్లి చెక్ డాం కూల్చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23**

జమ్మికుంట మండలంలోని గుంపుల- శంభనపల్లి వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? ఇసుక మాఫియా తమ వ్యాపారానికి అడ్డుగా చెక్ డ్యాం ఉందని కూల్చి వేసిందా ..? అనే విషయంపై నిజా లను నిగ్గు తేల్చాలని , ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని , అట్టి వారిపై పిడి యాక్ట్ పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. - శంభనపల్లి - గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభనపల్లి - గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా , లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ , దర్యాప్తు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి , ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం , పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొనగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంటలో “సప్తశక్తి సంగం” ( మాతృ సమ్మేళనం )




**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నడపబడుతున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంటలో “ సప్తశక్తి సంగం “ ( మాతృ సమ్మేళనం ) జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంతా కార్యదర్శి అనఘా వేంకటలక్ష్మి పాల్గొని భారతదేశ ఉన్నతిలో మహిళల పాత్ర గురించి




వివరించారు పిల్లలను సంస్కారవంతులుగా తీర్చి దిద్దుటలో తల్లుల పాత్ర ప్రధానము అన్నారు. మరియొక వక్త అలివేలు మంగ కుటుంబ ప్రబోదన్ మరియు పర్యావరణ అంశాలుగురించి వివరిస్తూ ఉమ్మడి కుటుంబాలన్నీ విచ్చిన్నమై పోతున్నాయి, కుటుంబం లో బంధాలు బంధుత్వాలు కనుమరుగైపోతున్నాయి కావున కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలసి ఉన్నది. ప్రపంచానికి భారత్ దేశాన్ని తలమానికగా నిలిపేందుకు మార్గం మన కుటుంబ వ్యవస్థ. అలాగే పర్యావరణం పట్ల మనకు స్పృహ అవసరము పర్యావరణ పరిరక్షణలో కుటుంబము ఆ కుటుంబాన్ని నడిపిస్తున్న మహిళల పాత్ర ఎంతగానో ఉంటుంది కాబట్టి మన పర్యావరణాన్ని మనము పరిరక్షించుకోవాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళలు 120 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాతాజీలు ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
-జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ. 590 కోట్ల రుణాల పంపిణీ.
-రూ. 32 కోట్ల వడ్డీ రాయితీ పంపిణీ.
-18 సంవత్సరాల పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ
-మంత్రికి బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు








**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరు కాగా వారికి బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990లో మొదలైన మహిళా సంఘాల గ్రూపులు కాలక్రమంలో 2004, 2014 మధ్య కాలంలో ఉన్న ప్రభుత్వాలు పావల వడ్డీ రుణాలు అందించిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి కోసం అనేక రకాల కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహిళలకు పావలా వడ్డీకి రుణాలు అందజేయడం మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం, పెట్రోల్ పంపులు మంజూరు చేయడం, షాపింగ్ కాంప్లెక్స్ లో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించడం, మహిళలకు స్వయం ఉపాధి పథకాలు ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం బాగుపడుతుందని కుటుంబాలు బాగుపడతే గ్రామాలు బాగుపడతాయని మంత్రి అన్నారు. తెల్ల రేషన్ కార్డులో పేరు నమోదై ఉండి పార్టీలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మహిళలను అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు.

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అంజయ్య, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ సూర్యారావు, జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షులు పరిష , సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అధికారుల రిలే నిరాహార దీక్షలు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 23:** సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారంకై ఆదివారం గోదావరిఖనిలోని సిఎంఓఏఐ కార్యాలయంలో అధికారులు పెద్ది నర్సింహులు, పొనుగోటి శ్రీనివాస్ సెంట్రల్ జనరల్ సెక్రటరీ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారుల వేతనాల్లో భాగమైన, పీఆర్పీ బకాయిలు, గత రెండు సంవత్సరాలుగా చెల్లించని కారణముగా పలు రకాలుగా నిరసనలు చేపట్టామని, యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల బకాయిలు వెంటనే చెల్లించాలని, బకాయిల చెల్లింపులో, జరుతున్న అసాధారణ ఆలస్యాన్ని నిరసిస్తూ, ఆందోళనతో, రిలే నిరాహార దీక్షలు అన్ని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు నిర్వహించుటకు నిర్ణయం తీసుకొన్నారు. ఇదే విషయమై,గతములో, 14 రోజులు బ్లాక్ బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తదుపరి యాజమాన్యానికి, ఈ నెల 9వ తేదీన నోటీసు ఇచ్చినప్పటికీ, ఈ విషయం లో పురోగతి లేనందువల్ల ఆందోళనలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో బి.మల్లేష్, కె.వెంకటేశ్వర్ రెడ్డి, పంతుల, సంజీవ్, ఆర్జీ 1,2, శ్రీరాంపూర్ ఎస్టిపిపీ ఏరియాల అధ్యక్షుల తోపాటు, కె.మల్లేష్, పెరుమాళ్ళ శ్రీనివాస్, అంజయ్య, జక్కారెడ్డి, శ్రీనివాస్ పాల్గొనగా, ఆన్ లైన్లో, టీ.లక్ష్మీపతి గౌడ్ సెంట్రల్ ప్రెసిడెంట్, వెంకటాచారి, నర్సింహ్మా రావు, యస్.రమేష్, శివ ప్రసాద్, కోలా శ్రీనివాస్, మదన్ నాయక్, చిల్క.శ్రీనివాస్ లు, కార్పొరేట్, కొత్తగూడెం, భూపాలపల్లి, మందమర్రి, ఇల్లందు, అర్జీ-3, మణుగూరు, బెల్లంపల్లి ఏరియాల అధ్యక్ష కార్యదర్శులు ఇతర ప్రతినిధులు పాల్గొని ఈ మేరకు తీర్మానించారు. ఇది ఈ నెల 30 తారీకు వరకు కొనసాగించి, అప్పటికి ఏ నిర్ణయం రానిచో, డిసెంబర్ 1 తారీకు నుండి నోటిస్ లో తెలియజేసినట్టుగా, వర్క్ టు రూల్ చేపట్టనున్నట్టు తెలిపారు.

# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్.





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 23**
శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక.
ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు. కిక్కిరిసిన దేవాలయం.
తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణలతో, హెూమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం రోజున కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హెూమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణంకిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

# కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు న్యాయవాదుల వినతి
- పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆది శ్రీనివాస్
- కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాదులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ కోర్టులో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ పరంగా పరిష్కరించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ వేములవాడ కోర్టు బిల్డింగ్ పైన అడిషనల్ కోర్టు, గెస్ట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించుట, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టు పరిధిలో కలపడం కొరకు తదితర సమస్యలపై ప్రభుత్వ విప్ కు వినతి పత్ర సమర్పించడం జరిగిందని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు సదానందం తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ఆది శ్రీనివాస్ కు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, పెంట రాజు, రాజశేఖర్ రెడ్డి, నాగుల సంపత్ కుమార్, పంపరి శంకరయ్య, పిల్లి మధు, కనికరపు శ్రీనివాస్, గుజ్జె మనోహర్, తిరుపతి, కనపర్తి రాజశేఖర్, గుడిపల్లి మహేష్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఇస్లాం నగర్ లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఇస్లాంనగర్ కు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.త్వరలోనే ఇస్లాం నగర్ లో కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..పలు డ్రైనేజీ సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో పదవ తరగతి విద్యార్థుల పోషకులకు అవగాహన కార్యక్రమం.






**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 23**
పదవ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , ఆచార్యులకు ఉద్దేశించిన అవగాహనా కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరైన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా. చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు, తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు సమగ్రమైన మార్గదర్శకత్వాన్ని అందించారు. సంస్కారం, నిజాయితీ,ఆత్మవిశ్వాసం వంటి ముఖ్య విషయాలను వివరించారు. తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల విజయానికి ఎంత కీలకమో స్పష్టంగా తెలియజేశారు.

సమాజ పరిరక్షణలో శిశుమందిరాల పాత్ర, విద్యా విలువలు, విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తి, శిశుమందిరాలు సర్వాంగీనా వికాసం కోసం ప్రయత్నిస్తున్నాయని అతిథిగా విచ్చేసిన ఎలగందుల సత్యనారాయణ అన్నారు.వీరితో పాటు రామ్మోహన్, కొత్తూరి ముకుందం, గీకురు శ్రీనివాస్ అతిథులు గా పాల్గొన్నారు.కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆచార్యులు ఈ ఓరియంటేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు , ఆచార్యులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు



- నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి సత్యసాయి బాబా చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు.అంతరం ఎస్పీ ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్.ఐ కిరణ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ అధికారి, పద్మ, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన భోజన మహెూత్సవంలో ప్రభుత్వ విప్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన కేదారేశ్వర స్వామి సన్నిధిలో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన వనభోజన మహెూత్సవంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, చీకోటి శ్రీహరి, కట్కూరి శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్, మస్తాన్, ముంజ ఉమేందర్ గౌడ్,బుస్స దశరథం ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు యంత్రానికి పూజ నిర్వహించిన జాడి బాల్రెడ్డి



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 23**
కరీంనగర్ రేకుర్తి కొత్త వాడకు చెందిన రైతు గొల్లె శంకర్ భూమిని దున్నడానికి కొనుగోలు చేసిన యంత్రంకు పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్రెడ్డి పూజ నిర్వహించి మాట్లాడుతూ గోలే శంకర్ కొనుగోలు చేసిన యంత్రము ద్వారా సొంత భూములను చదును చేయడం వలన ఆర్థికంగా వెలుసుబాటు అవుతుందని, రకరకాల కూరగాయలను, తృణధాన్యాలను పంటలను పండించి దిగుబడిని పెంచాలని అన్నారు.పూజ కార్యక్రమంలో రైతులు దుర్గం మోహన్, దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బి.ఆర్.ఎస్ కార్యకర్తకు అండగా నిలిచిన వ్యాల్ల హరీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 23:**



రామగుండం నియోజకవర్గంలోని కార్పొరేషన్ కార్పొరేషన్ పరిధి కెసిఆర్ కాలనీకి చెందిన గారె పల్లి సంతోష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో (పక్షవాతం) బాధపడుతున్నారు. వైద్య చికిత్స కూడా డబ్బులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని విషయం తెలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యల్ల హరీష్ రెడ్డి ఆదివారం వైద్య ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి భరోసాగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని ఎలాంటి ఆపద వచ్చిన విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా భరోసాగా నిలుస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి పనిచేస్తానని రాబోయే ఎన్నికలు ఏవి వచ్చిన కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనుముల కళావతి, పర్శ స్వాతి, అల్లి గణేష్, బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన యువకుడు తేదీ 23 11 2025 రోజున ఫిర్యాది పులవేన అంజలి భర్త కుమార్ గ్రామం మాచనపల్లి అను ఆమె పోలీస్ స్టేషన్ కి వచ్చి తన భర్త అయినా కుమార్ తండ్రి రాజయ్య వయసు 36 సంవత్సరాలు తాగుడుకి అలవాటు పడి ప్రతిరోజు ఉదయమే తాగడంతో తేదీ 17 11 2025 రోజున తన భర్త కుమార్ ని తన మామ అయిన రాజయ్య ఎందుకిలా తాగుతున్నావు అని మందలించగా అదే రోజు ఉదయం 10:30 గంటలకి ఇంట్లో నుండి ఎవరికి ఏమి చెప్పకుండా వెళ్ళిపోయినాడని తమ బంధువుల వద్ద మిత్రుల వద్ద వెతికిన తన ఆచూకీ దొరకడం లేదని తెలుపగా కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్న పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 23:**
ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం భీమునిపట్నంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్మాసు ప్రభాకర్ ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రావికంటి వరప్రసాద్ ను ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్య భవన్ నిర్మాణానికి సంఘం సభ్యులు సహకారం అందించాలని, నిరంతరం శ్రమించి భవన నిర్మాణానికి తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావికంటి ఈశ్వర్, లింగమూర్తి, వెంకటరమణ, వంశీ, ఒల్లాల సురేష్, నటరాజశేఖర్, దామోదర్, అంజయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల డిఎస్పీగా నాగేంద్ర చారి



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
సిరిసిల్ల సబ్ డివిజన్ డిఎస్పీగా నాగేంద్ర చారి ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

# బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి జిల్లా డీసీపీ భూక్యా రామ్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 23:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ నూతన డీసీపీగా భూక్యా రామ్ రెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. డీసీపి పుల్ల కరుణాకర్ స్థానం లో సీఐడీ విభాగంలో ఎస్పీగా పనిచేస్తున్న భూక్యా రామ్ రెడ్డి డీసీపీగా నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల లోని గర్జనపల్లికి చెందిన ఆయన 1989 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగి 2020 లో ఐపీఎస్ హెూదా సాధించారు. డీసీపీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా, శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పోలీసు సిబ్బంది సహకారంతో సమర్ధవంతమైన పోలీసింగ్ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లలో, సీఐల వద్ద, ఏసీపీలను సంప్రదించాలని, సమస్య పరిష్కారం కాకపోతే డీసీపీ ఆఫీసు కు రావాలని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని, గంజాయి సేవించేవారిని మరియు నిషేదిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా, సరఫరా, నిల్వ చేయడం వంటి వాటిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని తెలిపారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# భీమన్న గుడిలో భక్తుల రద్దీ

- కోడె మొక్కులు చెల్లించి, స్వామివారిని దర్శించుకున్న భక్తులు
-స్వామివారి దర్శనానికి రెండు గంటల సమయం





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ?ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాంప్రదాయాన్ని పాటిస్తూ, భక్తులు తమ మొక్కుబడులను, కోడె మొక్కులను భక్తి శ్రద్ధలతో చెల్లించుకున్నారు. పిల్లా పాపలు, కుటుంబాన్ని చల్లగా చూడాలని భక్తులు స్వామివారిని వేడుకున్నారు. భక్తుల రద్దీతో భీమేశ్వరాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఘనంగా ముగిసిన సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 23**
కరీంనగర్ భగత్ నగర్ లోని విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి అని జిల్లా చదరంగ సమాఖ్య బాధ్యులు అంత గిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా చదరంగ సమాఖ్య వ్యవస్థాపకులు కేవీ ఆనంద్ , రాచకొండ సత్యనారాయణ, మంచిర్యాల్ చెస్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ ఆకుల రవీందర్, భరోసా స్వచ్ఛంద సంస్థ నాగరాజు, శ్రీ చైతన్య ఫార్మసీ సంస్థల ప్రిన్సిపల్ రామ్ నరసింహారెడ్డి , కనకయ్య హాజరై గెలుపొందిన క్రీడా చిన్నారులకు ట్రోఫీలుఅందజేశారు .కార్యక్రమంలో భాగంగా కె.వి



ఆనంద్ ని శాలువాతో సత్కరించారు .అనంతరం మాట్లాడుతూ చెస్ క్రీడా మేధో సంబంధమైన క్రీడా అని తెలిపారు.కరీంనగర్ జిల్లాలో చెస్ క్రీడలో క్రీడా చిన్నారులు ముందుండాలని ఆకాంక్షించారు. పోటీలను నిర్వహించిన నిర్వాహకుల్ని అభినందించారు.
టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ



పోటీలకు వివిధ జిల్లాల నుండి మొత్తంగా సుమారు 50 మంది క్రీడా చిన్నారులు పాల్గొన్నారు అని తెలిపారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అండర్ 15, 13, 11,9,7 కేటగిరీల కు పోటీలు నిర్వహించారు .ఈ టోర్నమెంట్ కి చీఫ్ ఆర్బిటర్గా కొప్పర్తి శివయ్య వ్యవహరించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.. ఉచిత మందుల పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబరు 23**
నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ హనుమకొండ ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (ప్రాథమిక) పాఠశాలల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. హనుమకొండ లోని నెఫ్రాన్ కిడ్నీ సెంటర్, నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో యూరాలజిస్ట్, గోల్డ్ మెడల్ గ్రహీత డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ సమక్షంలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరానికి పలు రకాల వైద్య నిపుణులు హాజరై అక్కడికి వచ్చిన ప్రజలను ఆరోగ్యశ్రీలో భాగంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కిడ్నీ ప్రోస్టేట్, మరియు అన్ని రకముల కిడ్నీ సంబంధ, మూత్ర సంబంధించిన అన్ని రకాల పరీక్షలను నిర్వహించారు. ప్రజలు మారుతున్న కాలానుగుణంగా ఆహార అలవాట్లలో జాగ్రత్తలు



తీసుకోవాలని చిన్నపాటి నిర్లక్ష్యంతోనే జబ్బుల బారిన పడుతున్నారని యూరాలజిస్ట్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాంటి అవకాశాన్ని నిర్లక్ష్యం చేయరాదన్నారు. హుజరాబాద్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి చక్కని స్పందన లభించిందని వందకు పైగా మంది హాజరై వైద్య



పరీక్షలు చేయించుకున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా మూత్రపిండాలకు సంబంధించిన సమస్య ఉన్న ఎలాంటి జబ్బు ఉన్న తమ నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ ను, నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించి ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందవచ్చునని డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆసుపత్రుల వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాలెల్మ లో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**-యువ సేన యూత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో**
**-గడి కాడి యాదగిరి యువ సేన యూత్ అధ్యక్షులు**

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
అందోలు మండలంలోని తాలెల్మ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దూదేకుల ఉమర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు పదిహేను రోజుల క్రితం మృతి చెందాడు ఈ సందర్భంగా గ్రామ యువసేన యూత్ అధ్యక్షులు గడి కాడి యాదగిరి మాట్లాడుతూ ఉమర్ గత కొంత కాలంగా జోగిపేట పట్టనంలొ తోపుడు బండి పై పళ్ల వ్యాపారం చేస్తూ మరో పక్క ఇతర పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారని ఆయన చెప్పుకొచ్చారు ఉమర్



అకాల మరణం తెలుసుకున్న యువ సేన యూత్ సభ్యులు ఆ పేద కుటుంబానికి వారికి సాధ్యమైనంత ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకొని ఉమర్ కుటుంబానికి 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శాబది రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోడోల్ల శంకర్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముస్తఫా, సెక్రటరీ మహమ్మద్ దస్తగీర్, ట్రెజరరీ బోడోల్ల దత్తు, సింగూరి మధు, యూత్ సభ్యులు నామ రాజశేఖర్, నిర్మల కిరణ్, కవ్వంపల్లి బక్కప్ప, మంగలి విశ్వనాథం, మంగలి శంకర్, గౌరీల మల్లేశం, వీరేశం శివచందర్ మల్లేశం మహేష్, మల్లేశం, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సత్యసాయి 100వ శతజయంతి ఉత్సవాలు..





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు మేనేజర్ జి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ తల్లిపై ప్రేమ, మాతృభూమిపై ప్రేమ ఉంటే.. ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను రాజిరెడ్డి కొనియాడారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శానిటరీ ఇనస్పెక్టర్ సదానందం, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్



- వధూవరులను ఆశీర్వదించిన ఆది శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లె గ్రామానికి చెందిన వంగ మల్లేశం పద్మ దంపతుల కుమార్తె రేణుక హరీష్ ల వివాహం పట్టణంలోని రిషిక గార్డెన్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, అయ్యోరు పల్లె మాజీ సర్పంచ్ వంగళ రాజమల్లయ్య, మాజీ కౌన్సిలర్ వంగళ శ్రీనివాస్, తోట ఆగయ్య, హార్దిక్, షహబాజ్ ఖాన్, షోయెబ్ ఖాన్,సోహెల్ ఖాన్, కూరగాయల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

సోమవారం నవంబర్ 24 2025

# 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమంలో భాగంగా చలికాలపు రహదారి భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ సూచనలు

హైదరాబాద్: నవంబర్ 23: తెలుగు వెలుగు

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ రాష్ట్రంలో రహదారి భద్రతను పెంపొందించే లక్ష్యంతో 'అరైవ్ అలైవ్' పేరుతో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విధితమే. ఈ కార్యక్రమంద్వారా, ముఖ్యంగా చలికాలంలో పొగమంచు కారణంగా సంభవించే ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన కీలక సూచనలను పోలీస్ శాఖ పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేసింది.

చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ముందున్న వాహనం లేదా ఆగి ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో, డ్రైవర్లు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సూచించింది.

చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన కీలక జాగ్రత్తలు

### 1.ముందుగానే ప్రయాణం మొదలుపెట్టండి

పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి గమ్యస్థానానికి చేరుకోవాల్సిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని, నిర్ణీత సమయం కంటే కొద్దిగా ముందుగానే బయలుదేరండి. తొందరపాటును నివారించడం ద్వారా డ్రైవింగ్ పై ఏకాగ్రత పెరుగుతుంది.

### 2.అతివేగం, ఓవర్ టేకింగ్‌కు దూరంగా ఉండండి

ముందున్న వాహనాలు, రోడ్డు స్పష్టంగా కనిపించనందున అతివేగం, ఓవర్ టేకింగ్ అత్యంత ప్రమాదకరం. వేగంగా వెళ్లడం వలన వాహనం నియంత్రణ (కంట్రోల్) తప్పే ప్రమాదం ఉంది. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ఎదురుగా ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టం.

### 3.లో-బీమ్ లైట్లనే వాడండి

పొగమంచులో హై-బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై, ఎదురుగా చూడటం మరింత కష్టమవుతుంది. కాబట్టి, తప్పనిసరిగా లో-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే వాడండి. ఫాగ్ లైట్లు ఉన్న యెడల, వాటిని కూడా ఉపయోగించాలి. ఇది మీ వాహనం ఎంత దూరంలో ఉందో ఇతరులకు స్పష్టంగా తెలుపుతుంది.

### 4.సురక్షిత దూరాన్ని పాటించండి

ముందు ఉన్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత సురక్షిత దూరాన్ని ఉంచండి. దీనివలన ముందు వాహనం సడన్ బ్రేక్ వేసినా, అంచనా తప్పినా దాన్ని ఢీకొట్టకుండా నివారించవచ్చు.

### 5.నిర్దేశించిన లేన్లలోనే నడపండి

ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టమవుతుంది. నిర్దేశించబడిన లేన్లలో మాత్రమే వాహనాన్ని నడపండి.

### 6.కిటికీ అద్దాలను కొద్దిగా దించండి

వాహనాన్ని నడిపేటప్పుడు కిటికీ అద్దాలను కొద్దిగా దించడం వలన (పాక్షికంగా తెరవడం), పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నమవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది.

### 7.ఎక్కువ పొగమంచు ఉంటే వాహనం ఆపండి

కొన్నిసార్లు పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే, గమ్యస్థానానికి వెళ్లాలనే తొందరలో తప్పులు చేయకుండా, సురక్షిత ప్రదేశంలో కాసేపు వాహనాన్ని ఆపివేసి, మళ్లీ ప్రయాణం కొనసాగించండి.

### 8.అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి

పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన డ్రైవర్ దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క ముందు, వెనుక కిటికీ అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి. అవసరాన్ని బట్టి వైపర్లను, డీఫ్రాస్టర్లను వాడుతూ అద్దాలను స్పష్టంగా ఉండేలా చూసుకోండి.

### 9.ఇండికేటర్లను ముందుగా ఉపయోగించండి

మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగానే తెలిసేలా ఇండికేటర్లను ముందుగా ఉపయోగించండి. వెనుక వచ్చే డ్రైవర్లకు నిర్ణయం తీసుకోవడానికి తగినంత సమయం ఇచ్చేలా సంకేతం అందించండి.

### 10.సడన్ బ్రేకింగ్ నివారించండి

చలికాలంలో రోడ్డు తడిగా ఉండి, వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఎక్కువ. బ్రేకులను నెమ్మదిగా, జాగ్రత్తగా అప్లై చేయండి. సడన్ బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉంది. నిర్దిష్టమైన వేగంతో వాహనాలను నడపడం ద్వారా స్కిడ్ కాకుండా నివారించవచ్చు.

తెలంగాణ పోలీసు శాఖ చేసిన ఈ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పక పాటించి, తమ ప్రయాణాన్ని సురక్షితంగా, విజయవంతంగా ముగించాలని విజ్ఞప్తి చేస్తోంది.

# భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నవంబర్ 23 తెలుగు వెలుగు

భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఒక గొప్ప గౌరవం.. అరుదైన అవకాశం అని బాబా మనుషుల్లో దేవుడిని చూశారు.. ప్రేమతో మనుషులను గెలిచి,నా తన సేవలతో దేవుడిగా పూజించబడుతున్నార ni6 ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు ఆయన మన మధ్య లేకపోయినా వారి స్ఫూర్తి మనందరిలో ఉంది.. మీ అందరిలో కనిపిస్తోందని బాబా గారు ప్రభుత్వాలతో పోటీ పడి కేజీ నుంచి పీజీ వరకూ పేదలకు ఉచితంగా విద్యనందించారుపేదలకు ఉచిత వైద్యం అందించి దేవుడిగా కొలువబడుతున్నారు గతంలో పాలమూరు జిల్లాలో బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు తాగునీటి కష్టాల నుంచి విముక్తి చేసి వారి దాహార్తిని తీర్చారు %ఎఱ%తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోనే కాదు తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచ వ్యాప్తంగా బాబా ట్రస్ట్ సేవలు కొనసాగుతున్నాయి మానవ సేవే మాధవ సేవ అని నమ్మి విద్య, వైద్యంతో పాటు ప్రజలకు మంచినీటి కష్టాలను దూరం చేసి వారి దాహార్తిని తీర్చాలని ప్రపంచంలో కోట్లాది మంది జీవితాలలో బాబా స్ఫూర్తి నింపారు. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో బాబా ట్రస్ట్ సేవలు కొనసాగుతున్నాయని ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు రావడం ఈ నేల పవిత్రతను తెలియజేస్తోంది బాబా సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది తెలంగాణలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని ఆదేశించాం తెలంగాణ రాష్ట్రంలో బాబా సేవలను విస్తృతం చేసేందుకు మా ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### ●మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో సంబరాలు



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు నియమితులైన సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే క్రమంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేడిపల్లి సత్యం గారికి అవకాశం కల్పించారన్నారు. చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ పట్ల ఇష్టంతో అంచలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ కరీంనగర్ జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని, చొప్పదండి నియోజకవర్గంలో పార్టీని తిరుగులేని స్థాయిలో ఉంచడమే కాకుండా శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించారన్నారు. మేడిపల్లి సత్యం గారి నాయకత్వంలో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని దమ్మున్న యువ నాయకుడిని జిల్లా బాస్ గా ఎంపిక చేసినందుకు అధిష్టానానికి చొప్పదండి మండల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ డా. శభరీష్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఈరోజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఈరోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ములుగు ఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనను మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్ర భుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, ఈ క్రమంలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన ఆయనను ములుగు ఎస్పీ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి జిల్లా పరిధి అధికారులతో మాట్లాడినారు. అనంతరం కురవి భద్రకాళి సమేత విరభద్రస్వామి వారి దర్శించుకున్నారు.

# ఇల్లూరు గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ





ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు. భట్టి విక్రమార్క గారి అదేశాల మేరకు ఇల్లూరు గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సిసి శ్రీనివాస్ గారి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు పత్తెపరుపు సంగయ్య గారు,కోట.అంజయ్య గారు,అధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన మహిళలకు ప్రభుత్వం తరపున చీరలను పంపిణీ చేస్తూ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని తెలిపారు.

మహిళలు భారీ సంఖ్యలో హాజరై చీరలను స్వీకరించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామ.రఘు గారు,కోట.రాకేష్(ఇందిరమ్మ కమిటీ సభ్యులు) గద్దల.శ్రీ వల్లీ (ఇందిరమ్మ కమిటీ సభ్యులు) కోట.వాసు(యస్సీ సెల్ అధ్యక్షుడు) కోట.కరుణ, గద్దల.రాకేష్ (మజీ యస్సీ సెల్ అధ్యక్షుడు) కోట.వెంకటేశ్వర్లు (సోషల్ మీడియా ఇంచార్జ్) కోట.ఆశోక్ (సోషల్ మీడియా ఇంచార్జ్)కోట. నగేష్,కటారపు. పుల్లయ్య,కోట. సురేందర్, కోట. మరియదాసు, గ్రామ దీపిక.సీత, కోట.నిర్మల, కోట.వేణు., యడ్లపల్లి.సత్యనారాయణ, మువ్వా.పద్మావతి, షేక్. పెద్దపుల్లమ్మ,గూడపాటి. మంగమ్మ,లక్ష్మీ తిరుపతమ్మ, జవ్వాజి. రమణమ్మ, మానం.పుష్పవతి,పత్తెపరుపు సామ్రాజ్యం, షేక్.బేగం,రేష్మా,మస్తాన్ భీ,షేక్.అమీనా భీ,రంజాన్, గరికిపాటి.కుమారి, మైబుబ్, అమీనా,మొగలాభీ,అమీనా భీ,రేష్మా భీ,గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు..

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన రామావఝుల.



తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా యువనేత తోట. దేవి ప్రసన్నను ఎన్నిక చేయడం పట్ల గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ హర్షం వ్యక్తం చేస్తూ దేవి ప్రసన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువ నేత తోట ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లాలో కాంగ్రెస్.పార్టీ గ్రామస్థాయి నుండి పటిష్టంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు తమ వంతు పాత్ర పోషించాలని రామావఝుల కోరారు.

# సిఓఇ ప్రతిభ కేంద్రంలో టాటా బిల్డింగ్ వారి వ్యాస రచన పోటీలు

టాటా బిల్డింగ్ ఇండియా వారు వ్యాసరచన పోటీని సిఓఇ ప్రతిభ కేంద్రం అలుగునూరులో నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు మెడల్స్ సాధించడం జరిగింది. అందులో జూనియర్ విభాగంలో సిహెచ్.ఐశ్వర్య గోల్డ్ మెడల్, ఈ.అనన్య సిల్వర్ మెడల్, కే.శ్రీనిధి బ్రాంజ్ మెడల్, అదేవిధంగా సీనియర్స్ విభాగంలో జే.ప్రవళిక గోల్డ్ మెడల్, వై.అవిశ్మ సిల్వర్ మెడల్, ఏ.చందన బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ విద్యార్థులను జోనల్ అధికారి ప్రత్యూష గారు మరియు వైస్ ప్రిన్సిపాల్ మాధవి జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, లైబ్రేరియన్ సుస్మిత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# తోండల గోపవరం లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గున్న మధిర మార్కేట్ కమిటీ డైరక్టర్ అద్దంకి రవికుమార్





తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనమల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క గార్ల ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో చేపట్టిన ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మధిర మండలం తొండల గోపురం గ్రామపంచాయతీలో సి సి మురళి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పాల్గొని ఆడపడుచులకు చీరల పంపిణీ చేయడం జరిగింది

ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క గారు మహిళా సాధికారత కోసం పరితపిస్తూ మహిళలు గౌరవంగా ఉండాలని కోరుకుంటున్నారని ఆ ఆలోచనలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివో వాసిరెడ్డి సుజాత ఎల్ ఉష చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నరెడ్ల వెంకట రెడ్డి షేక్ ఖన్నం సాహెబ్ కాశి బోయిన శేషు కుమార్ వేల్పుల సత్యం సూర్యదేవర వెంకటేశ్వరరావు బొబ్బిళ్ళ వీర వెంకయ్య కాశి బోయిన నరసింహారావు వేల్పుల సాంబయ్య కాశి బోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి పట్టివేత..

### 7.75 గంజాయి స్వాధీనం.

హైదరాబాద్ నవంబర్ 23 తెలుగు వెలుగు.

రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీం ఎల్బీనగర్ సర్కిల్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో సారంగాపూర్ మండలం జగిత్యాలకు చెందినటువంటి కట్ట గణేష్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందికి పట్టుబడ్డాడు.

అతని వద్ద 7.75 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు గంజాయి వినియోగిస్తూ తన స్నేహితులకు తన కష్టమర్లకు అమ్మకాలు జరుపుతూ ఉంటాడని విచారణలో వెల్లడైనట్లు రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ తెలిపారు.

# ముత్తిరెడ్డి గూడెం రైల్వే అండర్ బ్రిడ్జ్ సాధించిన ఎంపి చామలకు పాలభిషేకం



భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముత్తిరెడ్డిగూడెం రైల్వే గేటు తొలగిస్తూ అండర్ ప్రాసెస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రైల్వే శాఖ మంత్రితో పార్లమెంట్లో చర్చించి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేయడం జరిగింది.అందువల్ల రైల్వే గేటు పరిధిలో ఉన్నటువంటి గ్రామాలు గంగసాని పల్లి మరియు ముత్తిరెడ్డిగూడెం మరియు బస్వాపురం యాదాద్రి టెంపుల్ పరిసర ప్రాంతాల ప్రజలు భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ నేను మరియు గ్రామ శాఖల వినతి పత్రాలతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సాకారంతో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో పార్లమెంట్లో చర్చించి ముత్తిరెడ్డిగూడెం రైల్వే గేటు వద్ద ప్రయాణికుల ఇబ్బందులను గమనించి అండర్ ప్రాసెస్ బ్రిడ్జి కొరకు నిధులు మంజూరు అయిన కూడా ఆర్ఓ బ్రిడ్జి కొరకు రైల్వే జీఎం ప్రత్యేక సర్వే చేసి పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని విధుల మంజూరు కొరకు నాకు వదిలేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అదేవిధంగా ఘట్కేసర్ నుంచి వంగపల్లి వరకు ఎంఎంటీఎస్ రైల్వే పనులు చురుకుగా కొనసాగుతున్నాయి.దీనివల్ల చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధి శరవేగంగా చెందుతుంది.మా గ్రామ ప్రజల తరపున నాయొక్క ప్రత్యేక కృతజ్ఞలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయిని ప్రవీణ్ కుమార్,ముత్తిరెడ్డిగూడెం మాజీ ఎంపీటీసీ లు కొండ అబ్బయ్య,జక్కుల స్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు స్వామి,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్,కొండ స్వామి,బొడుసు రాజు,కాంగ్రెస్ పార్టీ సభ్యులు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## (1)ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ, (2)లక్ష 16 వేల రూపాయల విరాళం అందజేసిన చెరుకు సర్వోత్తమ్ రెడ్డి-భారతి రెడ్డి దంపతులు,





భీమారం కోదండ రామాలయం అభివృద్ధిలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రహరీ గోడ నిర్మాణానికి ఆదివారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కన్నయ్య, ప్రవీణ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు, భీమారం కోదండ రామాలయ ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్తపోటు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాన్ని దాతల సహకారంతో అభివృద్ధి చేయనున్నట్టు ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని అన్నారు, ఆలయ కమిటీ సభ్యులు పోడేటి రవి మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన చెరుకు సర్వోత్తమ్ రెడ్డి-భారతి రెడ్డి దంపతులు ఆలయ అభివృద్ధికి లక్ష 16 వేల రూపాయలు విరాళం ఇవ్వడం శుభసూచకమని, వారి కుటుంబానికి భగవంతుని కృప ఉండాలని ఆలయ కమిటీ తరపున కోరుకుంటున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల కాటారపు హరిబాబు, గద్దె రాంరెడ్డి, గుడిమల్ల వెంకటేశ్వర్లు, సాయి ని లక్ష్మీనారాజు, బండి శ్రీరాములు, నల్లలా రాజలింగు, దుర్గం రాజు, జరుపుల రాజ్ కుమార్, సిరిపురం మధుకర్, మార్నేని మర్నేని లక్ష్మణ్, గుడిమల్ల నరహరి, కొక్కుల నరేష్, రమేష్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ గౌడ్, రంజిత్ రెడ్డి, సుంకరి రాకేష్, రాజ్ కుమార్, కేశవేణి సత్యనారాయణ, రామళ్ల పోశం, గుడిమల్ల గణేష్, భూ పెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరలు తెలంగాణలోని ప్రతి మహిళకు అందజేస్తాం



బిజినపల్లి మండలం యం పి డి ఒ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి .ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సియం రేవంత్ రెడ్డి సిరిసిల్లలోని చేనేత కార్మికులతో ప్రత్యేకంగా చీరలను తయారు చేయించారని పేర్కొన్నారు ..మహిళా సంఘాలతో పాటు ప్రతి ఇంటి మహిళలకు ఈ చీరలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలతో పాటు ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు, మండల్ ప్రెసిడెంట్ మిద్దె రాములు , నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి, భీమారంలో స్థానిక సంస్థల ఎన్నికల జీవో పత్రుల దహనం,




తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీలకు స్థానిక 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినాక బీసీలకు మొండిచేయి చూపించడం బిసి వర్గాలను మోసం చేయడమే అని భీమారం మండల బీసీ జేఏసీ నాయకులు అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం పాత పద్ధతిన ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధమవుతున్న తరుణంలో భీమారం మండలంలో ఒక్క సీటు కూడా బీసీలకు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని మార్చుకొని బీసీలకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు

## పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పోలీసు నివాళి



మహబూబాబాద్ జిల్లా
పుట్టపర్తి సత్యసాయిబాబా గారి 100వ జన్మదిన సందర్భంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.అర్ డిఎస్పీ శ్రీనివాస్ పూలమాల వేసి సత్యసాయి బాబా ప్రతిమకు నివాళులు అర్పించారు.
కార్యక్రమంలో డి.సీ.అర్.బి డిఎస్పీ గంద్రతి మోహన్, ఏఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, అర్.ఐలు భాస్కర్, సోములు, నాగేశ్వర్రావు, అర్.ఎస్.ఐ శేఖర్, పుల్లారావు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీసు అధికారులు సత్యసాయిబాబా బోధనలు, సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ సమాజ సేవలో భాగస్వామ్యాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్



తుర్కపల్లి మండల కేంద్రంలో రంగా ఫంక్షన్ హాల్ నందు పడమటి సోమారం పంచాయతీ కార్యదర్శి వేణు గౌడ్ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్.ఈ వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి పంజల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయానికి 8,22 కోట్ల ఆదాయం



తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి ఆలయానికి కార్తీకమాసం లో భారీగా ఆదాయం వచ్చింది ఈ నెల రోజుల్లో వేములవాడ రాజన్న ఆలయానికి రూ.8.22 కోట్ల ఆదాయం సమకూరింది లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు హుండీ ద్వారా రూ.4.22 కోట్లు కోడె టికెట్ల ద్వారా రూ.1.65 కోట్లు ప్రసాదాల ద్వారా రూ.1.73 కోట్లు రుద్రాభిషేకం టికెట్ల ద్వారా రూ.24.18 లక్షలు శీఘ్ర బ్రేక్ దర్శనాల ద్వారా రూ.63.53 లక్షలు కల్యాణం టికెట్ల ద్వారా రూ.39.60 లక్షలు, ఇతర సేవల ద్వారా రూ.66.73 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ఘనంగా పుట్టపర్తి సత్యసాయి జయంతి వేడుకలు




పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే
పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు జిల్లా పోలీస్ కార్యాలయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పోలీస్ అధికారులు సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు.అంతరం ఎస్పీ ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు కార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్ యాదగిరి ఎస్.ఐ కిరణ్ కుమార్ అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లబోతుల ప్రసాద్ షష్టిపూర్తి వేడుక



మధిర సేవాసమితి అధ్యక్షులు, ప్రధాన ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లబోతుల ప్రసాద్ రావు గారు నిర్వహించిన షష్టిపూర్తి కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో..గౌరవ అధ్యక్షులు: మక్కెన నాగేశ్వరరావు,,కార్యదర్శి: చేకూరి వినోద్,గౌరవ సలహాదారులు: రావిరాల శశికుమార్, ధనిశెట్టి శ్రీనివాసరావు,తాళ్లూరి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షుడు సుంకర సీతారామ్,సహాయ కార్యదర్శులు..సుభా, దుబాసి రాజేష్,ప్రచార కమిటీ సభ్యులు: రమేష్, నవీన్, కార్యవర్గ సభ్యులు:పసుపులేటి శ్రీనివాస్,తోట సాయి,కందుకూరి నరేష్, వేల్పుల రామారావు, కళ్యణపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు..
ఈ సందర్భంగా ప్రసాద్ గారి సేవలను సభ్యులు కొనియాడుతూ, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్న కలగాలని కోరుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు గోసుకొండ రాజశేఖర్ రెడ్డి కుమార్తె రితిక – సరల్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీబీనగర్ మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 38వరోజు అన్నదాన కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస ఫైనాన్స్ సంస్థ పార్టనర్స్ చేతులు మీదగా స్వాములుకి అన్నదానం

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.38వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీనివాస ఫైనాన్స్ సంస్థ పార్టనర్స్ సత్తి వీరెడ్డి, కర్రి దుర్గారెడ్డి(డి.ఆర్) మరియు వారి ఇరువురి కుటుంబసభ్యులుతో,బంధువులు, మరియు స్నేహితులతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ప్రతి సంవత్సరం




కూడా శ్రీ శ్రీనివాస ఫైనాన్స్ సంస్థ పార్టనర్స్ జరిపే ఈ అన్నదానంలో మన ఆలయ ప్రాంగణంచుట్టూ ఉన్న వీధులులో ఉన్న చిన్నారులు అందరిని పిలిచి బోజనాలు పెట్టడం జరిగింది. అందువలన వీరు ఆదివారం రోజు పెట్టడానికి కారణం చిన్నారులు అందరకీ పాఠశాలలు సెలవు వుంటాయి అనే ఉదేశ్యం.ఈ కార్యక్రమంలో సుమారుగా 50 మంది చిన్నారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

## అంజలి, దశరథ, దంపతుల వివాహం లో జె.డి.యు.ఎస్,జాతీయ అధ్యక్షులు పాణ్యం. సుబ్రహ్మణ్యం స్వామి

**టి.డి.పి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల. చెంగల్ రాయులు**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ముక్కావారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం లొ జరిగిన దాన్నాసి. దశరథ, గోగడి .అంజలి, దంపతుల వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన జె.డి .యు. ఎస్, జాతీయ అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ భత్యాల . చెంగల్ రాయులు, ముఖ్య అతిథులు కాగా వీరి వెంట ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయన. సుబ్బారెడ్డి, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు చల్లా వెంకటేశ్వర్లు, గుండాల.



నరసింహులు, రాజు, నరసయ్య, విశ్రాంత ఉద్యోగులు కనపర్తి. శంకరయ్య, దేవరపల్లి సుబ్బరాయుడు, రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రత్యేక గుర్తింపు కలిగిన దళిత నాయకులు కనపర్తి. ఈశ్వరయ్య, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులు ఎడిసి మరియు వధువు తండ్రి గోగడి శ్రీనివాసులు, తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీ గోవిందరాజు స్వామి ఆర్ట్స్ కళాశాల ఇంచార్జ్ మరియు ఇంగ్లీష్ లెక్చరర్ పాణ్యం చంద్రయ్య, చిట్వేలు మండలం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం,వి.వో. ఆర్. డి, పాణ్యం రమణయ్య, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ మహిళా ఉద్యోగులు శోభాదేవి, మరి కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు హాజరయ్యారు.

## లక్కిరెడ్డిపల్లెలో పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు

లక్కిరెడ్డిపల్లె తాసిల్దార్, ఎం పిడిఓ కార్యాలయలలో పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని జరిపారు మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ పుట్టపర్తి సాయిబాబా మానవ జీవితానికి ఆదర్శప్రాయుడని పేర్కొన్నాడు పుట్టపర్తి పట్టణంలో ఆయన ట్రస్ట్ నుంచి ఎన్నో విద్యాలయాలు, వైద్యాలయాలు పేద ప్రజలకు కోసం నడుపుతున్నారు చుట్టుపక్కల గ్రామాలకు నీటి, విద్యుత్ సదుపాయం, ఇప్పటికీ ఆయన ట్రస్ట్ నుండి ప్రజలకు అందుతున్నాయి అని తెలియజేశాడు పకీరయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో






ఘనంగా శత దినోత్సవ కార్యక్రమం జరిగిందని అలాగే ప్రతి జిల్లాలో ప్రతి మండలాల వారీగా పుట్టపర్తి సాయిబాబా శతదినోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపాడు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డన్న , మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి షఫీ నాయక్ , తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య విద్యార్థులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మేడా విజయ శేఖర్ రెడ్డి ఒంటిమిట్ట,

ఒంటిమిట్ట టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటుచేసిన కళ్యాణ వేదికపై జరిగిన సిద్ధవటం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడ్వకేట్ ఆదినారాయణ కుమార్తెలి
గాదె వారి పెళ్లి సందడిలో "సాయి లావణ్య – వెంకట సాయి వినీత్" వివాహముకు ముఖ్యఅతిథిగా వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి
ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, గజ్జల నరసింహారెడ్డి



ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ఎస్వి రమణమోదుగుల నరసింహులు, మామిల ఈశ్వరయ్య,రఘునాథ్ రెడ్డి. సర్పంచ్ వెంకట నరసయ్య పామలూరు సుబ్రహ్మణ్యం మాద శ్రీనివాసులు శ్రీనివాసులు రెడ్డి డాక్టర్ శ్రీధర్ పెంచలయ్య పసుపులేటి మల్లికార్జున తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఒంటిమిట్టలో "గాదె" వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

ఒంటిమిట్టలో టిటిడి కళ్యాణ మండపం నందు ఆదివారం జరిగిన ఒంటిమిట్ట టౌన్ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది ఏజీపీ గాదె ఆదినారాయణ రావు కుమార్తె మరియు టీడీపీ నాయకులు వాణిజ్య విభాగం పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఉన్నం కిరణ్ కుమార్(కిరణ్ స్వామి) మేనకోడలు వివాహ మహోత్సవంలో పాల్గొని "సాయి లావణ్య – వెంకటసాయి వినీత్" అను నూతన వధూవరులను





ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ..........., ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు కొమరా వెంకట నరసయ్య డాక్టర్ శివపలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బయో డీజిల్ బంక్ లో ఘోర అగ్నిప్రమాదం

**●మంటల్లో చిక్కుకొని ఒకరు సజీవ దహనం**
**●మరొకరికి తీవ్ర గాయాలు**







పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని పాల్వాయి జంక్షన్ సమీపంలో ఉన్న బయో డీజిల్ బంక్ లో లారీ నుండి డీజిల్ అన్లోడ్ చేసే సమయంలో మోటార్ వేయడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడి వ్యాపించాయి. దీంతో అక్కడే పనిచేస్తున్న రషీద్ అనే వ్యక్తి మంటల్లో చిక్కుకొని సజీవ సమాధి అయ్యాడు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్లో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న మాచర్ల అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



సజీవ దహనం అయిన రషీద్

## వేలేరులో సరిపల్లి జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ



బాపులపాడు మండలంలోని వేలేరు గ్రామానికి చెందిన సరిపల్లి జయరాజు ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో, గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ నేడు నవంబర్ 23, 2025, ఆదివారం వారి గృహానికి విచ్చేశారు.దివంగత సరిపల్లి జయరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన వంశీ, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జయరాజు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ, సరిపల్లి జయరాజు సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ దాసు మృతి - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వంశీ

**స్థలం: వేలేరు, బాపులపాడు మండలం**
**తేదీ: నవంబర్ 23, 2025**

బాపులపాడు మండలం, వేలేరు గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ దాసు (వయస్సు సుమారు 55) అనారోగ్యం కారణంగా మరణించారు. ఆయన స్వగ్రామంలో చనిపోయారు. దాసు మరణంతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది.డా. వల్లభనేని వంశీ నివాళి, పరామర్శగన్నవరం మాజీ శాసనసభ్యులు . వల్లభనేని వంశీ మోహన్ గారు ఈ రోజు, నవంబర్ 23, 2025 న వేలేరు గ్రామంలోని దాసు ఇంటికి వెళ్లారు.దాసు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా . వంశీ మాట్లాడుతూ, దాసు మంచి రిపోర్టర్ అని, ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. ఆయన జర్నలిజం సేవలు గుర్తు చేసుకున్నారు.అనంతరం, వంశీ దాసు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో తాను వారికి అండగా ఉంటానని తెలిపారు.అంత్యక్రియలకు హాజరు దాసు అంత్యక్రియలకు స్థానిక రిపోర్టర్లు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దాసు కుటుంబానికి సానుభూతి తెలిపారు.





‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456